
RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 31 డిసెంబర్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:177



వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి (శ్రీవారిని) వారిని దర్శించుకున్నారు

# కాలుష్య రహిత హైదరాబాద్ మహానగరమే లక్ష్యం రేవంత్ రెడ్డి





వార్తా 4 లో

## తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 30(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** వికారాబాద్ శాసనసభ్యులు, తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కూతురు గడ్డం శ్రీ అనన్యతో కలిసి ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సాత్తు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలను ఆశీర్వదించాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వికారాబాద్ జిల్లా ప్రజలు మర్పల్లి మండల కుటుంబ సభ్యులు మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ తెలిపారు

## భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు



హైదరాబాద్ డిసెంబర్ 30 కొనుగోలుదారులకు శుభవార్త. గత కొన్ని రోజులుగా రాకెట్ వేగంతో దూసుకెళ్తున్న బంగారం వెండి ధరలకు కాస్త బ్రేక్ పడింది. గత మూడు రోజుల్లో బంగారం ధర రూ.3,850 మేర తగ్గింది. అటు వైట్ మెటల్ కూడా ఒక్కసారిగా పడిపోయింది. ఒక్కరోజే రూ.17 వేల మేర తగ్గింది.దరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,39,150కి తగ్గింది రెండు రోజుల క్రితం ఈ ధర రూ.1.43 లక్షలకు చేరిన విషయం తెలిసిందే. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,28,850 పలుకుతోంది. ఇక ఆకాశమే హద్దుగా దూసుకెళ్లిన వెండి ధరలు భారీగా పడిపోయాయి. కిలో వెండి ధర ఒక్కరోజే రూ.17,200 తగ్గింది. దీంతో రూ.2.50 లక్షలు దాటిన కిలో వెండి ధర.. తాజా తగ్గింపుతో రూ.2,40,800కి పడిపోయింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 8 శాతం మేర పడిపోయి 72.93 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక ఈ ఏడాది వెండి ధర దాదాపు 138 శాతం పెరిగింది. బంగారం ధర 75 శాతం పెరిగినట్లు మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెలుగు రాష్ట్రాలలో ఆధ్యాత్మిక శోభ





హైదరాబాద్ డిసెంబర్ 30 ;వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెలుగు రాష్ట్రాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచే భక్తులు వైష్ణవ ఆలయాలకు తరలివెళ్లి.. ఉత్తర ద్వార దర్శనాలు చేసుకుంటున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో తెల్లవారుజామునే ఉత్తర ద్వారాన్ని తెరిచారు. దీంతో భక్తులు పెద్ద ఎత్తున శ్రీవారిని దర్శించుకుంటున్నారు. వేములవాడలో రాజన్న ఆలయానికి అనుబంధంగా ఉన్న భీమన్న గుడిలో ఉత్తర ద్వార దర్శనాలు నిర్వహించారు..తెలంగాణలో యాదగిరిగుట్టలో ఉదయం 5.40 నిమిషాల నుంచి ఉత్తర గోపురం ద్వారా లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి అనుమతిస్తున్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలోనూ ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం ప్రారంభమైంది. గరుడ వాహనంపై శ్రీరామచంద్రస్వామి, గజవాహనంపై సీతమ్మ, హనుమత్ వాహనంపై లక్ష్మణుడు దర్శనమిచ్చారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో తెల్లవారుజాము నుంచే ఉత్తర ద్వార దర్శనానికి అనుమతిస్తుండటంతో భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. కామారెడ్డి జిల్లాలో శ్రీ వేంకటేశ్వర స్వామి, వేణుగోపాల స్వామి ఆలయంలోనూ వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులు క్యూ కట్టారు.

## అక్రిడిటేషన్, మీడియా కార్డులకు ఎలాంటి తేడా లేదు.

### ఆందోళన వద్దు, మీతో నేనున్నా

### డెస్క్ జర్నలిస్టులకు మంత్రి పొంగులేటి హామీ



హైదరాబాద్ :- అక్రిడిటేషన్ కార్డులకు, మీడియా కార్డులకు ఎలాంటి తేడా లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా అక్రిడిటేషన్ కార్డుదారులకు వర్తించే ప్రతి ప్రయోజనం మీడియా కార్డు దారులకు కూడా వర్తిస్తుందని ఈ విషయంలో డెస్క్ జర్నలిస్టులు ఎలాంటి అపోహలకు గురికావద్దని జీవో 252లో మార్పులు చేసి లిఖితపూర్వకంగా ఇస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టీడబ్ల్యు జేఎఫ్, డెస్క్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధులతో మంత్రి వివిధ అంశాలపై చర్చించి వారి సందేహాలను తీర్చారు. కొంతమంది అపోహలకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారు. మీరు వాటిని నమ్మకండి. ఎలాంటి పక్షపాతం లేదు. మీరెవరూ ఆందోళన చెందొద్దు. మీతో నేనున్నాను. రెండు విభాగాలుగా చూడాలన్న ఆలోచన కాదు. ప్రభుత్వ పరంగా అన్ని సంక్షేమ పథకాలను వర్తింపచేస్తాం. అర్హులైన, నిజమైన జర్నలిస్ట్‌లకు మేలు చేయాలన్న సంకల్పం, సదుద్దేశంతో తీసుకున్న నిర్ణయం. తెలంగాణ రాష్ట్రంలో మినహా దేశంలో ఇంత పెద్దమొత్తంలో అక్రిడిటేషన్ కార్డులు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే రాష్ట్రంలోని అన్ని జర్నలిస్ట్ సంఘాలతో సమావేశం నిర్వహిస్తామని ఆ సమావేశానికి డెస్క్ జర్నలిస్ట్‌లను కూడా ఆహ్వానిస్తామని అందరి అభిప్రాయాలను, సలహాలను సూచనలను తీసుకొని జర్నలిస్ట్‌లకు మరింత ప్రయోజనం చేకూరే విధంగా జీవో 252లో మార్పులు, చేర్పులు చేస్తామని హామీ ఇచ్చారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు బి. రాజశేఖర్, గంద్ర నవీన్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉపేందర్, మస్తాన్, నాయకులు నిస్సార్, విజయ, రాజారాం, స్పోర్ట్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు కృష్ణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ప్రజాబలం

31 డిసెంబర్ 2025 బుధవారం

## కమ్యూనిస్టులు, కాంగ్రెస్ ల కయ్యాలు...

బెంగళూరు శివారు ప్రాంతమైన యలహంకలో ఇటీవల జరిగిన ఇళ్ల కూల్చివేత ఘటన ఇప్పుడు రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ చిచ్చును రేపింది. కర్నాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేరళ ముఖ్యమంత్రి, సీపీఎం సీనియర్ నేత పినరయి విజయన్ చేసిన ఘాటు వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో చర్చనీయాంశమయ్యాయి. ఒక పక్క ఇండియా కూటమిలో మిత్రపక్షాలుగా ఉన్నప్పటికీ, ఈ రెండు పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. అసలు యలహంకలో ఏం జరిగింది? కేరళ సీఎం ఈ అంశాన్ని ఎందుకు హైలైట్ చేస్తున్నారు? ఇది కేవలం మానవతా దృక్పథంతో చేసిన వ్యాఖ్యలేనా లేక రాబోయే కేరళ ఎన్నికల కోసం వేస్తున్న రాజకీయ ఎత్తుగడా? అన్న కోణంలో అనేక ఊహాగానాలు సాగుతున్నాయి. బెంగళూరు నగర శివారులోని యలహంక పరిధిలో ఉన్న ఓ కాలనీలో దాదాపు 300 నుంచి 400 ఇళ్లను కర్నాటక అధికారులు ఈ నెల 20న నేలమట్టం చేశారు. ఇక్కడ నివసిస్తున్న వారిలో అత్యధికులు నిరుపేద ముస్లింలు. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే, బుల్డోజర్లతో తమ ఇళ్లను కూల్చేశారని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. అయితే, ఆక్రమణల తొలగింపు పేరుతోనే ఈ చర్యలు తీసుకున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, ఒకేసారి వందల ఇళ్లను కూల్చివేయడం, బాధితులకు ప్రత్యామ్నాయం చూపించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. గతంలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బుల్డోజర్ న్యాయం పేరుతో జరిగిన కూల్చివేతలను కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. కానీ, ఇప్పుడు సొంత పాలనలో ఉన్న కర్నాటకలో అదే తరహా ఘటన జరగడం కాంగ్రెస్ కు ఇబ్బందికరంగా మారింది. ఈ ఘటనపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వెంటనే స్పందించారు. కర్నాటక ప్రభుత్వం తీరును తప్పుబడుతూ, కాంగ్రెస్ పార్టీ కూడా సంఘ్ పరివార్ బాటలోనే నడుస్తోందని తీవ్ర విమర్శలు చేశారు. “ముస్లింల ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం బీజేపీ విధానం అయితే, కాంగ్రెస్ కూడా అదే సంస్కృతిని అనుసరిస్తోంది” అని ఆయన ఆరోపించారు. లౌకికవాదం గురించి మాట్లాడే కాంగ్రెస్, చేతల్లో మాత్రం హిందుత్వ ఎజెండాను అమలు చేస్తోందనేది పినరయి ప్రధాన ఆరోపణ. దీనికి కర్నాటక ప్రభుత్వం కూడా అంతే దీటుగా బదులిచ్చింది. కేరళ సీఎం తమ రాష్ట్ర వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని, బాధితులకు తాము అండగా ఉంటామని, ఇళ్లు కట్టిస్తామని కర్నాటక మంత్రులు కౌంటర్ ఇచ్చారు. పినరయి విజయన్ వ్యాఖ్యలను కేవలం పొరుగు రాష్ట్రంలో జరిగిన అన్యాయంపై స్పందనగా మాత్రమే చూడలేమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీని వెనుక బలమైన రాజకీయ కారణాలు, రాబోయే కేరళ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాలు దాగి ఉన్నాయని చెప్తున్నారు. జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో కాంగ్రెస్, సీపీఎం కలిసే ఉన్నా, కేరళలో మాత్రం ఈ రెండు పార్టీలే ప్రధాన ప్రత్యర్థులు. అక్కడ బీజేపీ ప్రభావం తక్కువ కాబట్టి, అధికారం ఎప్పుడూ ఎల్డీఎఫ్ (లెఫ్ట్) లేదా యూడీఎఫ్ (కాంగ్రెస్) చేతుల్లోనే మారుతుంటుంది. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ను దెబ్బకొట్టాలంటే, ఆ పార్టీని సాఫ్ట్ హిందుత్వ పార్టీగా ముద్ర వేయడం కమ్యూనిస్టులకు అవసరం. కేరళ రాజకీయాల్లో ముస్లిం ఓటు బ్యాంక్ చాలా కీలకం. సంప్రదాయబద్ధంగా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ద్వారా ముస్లిం ఓట్లు కాంగ్రెస్ కూటమి వైపు ఉంటాయి. ఆ ఓటు బ్యాంకును చీల్చడమే పినరయి లక్ష్యం. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల ఇళ్లు కూల్చేస్తోందని చెప్పడం ద్వారా, కేరళలోని ముస్లింలకు కాంగ్రెస్ ను నమ్మవద్దనే సంకేతాన్ని పంపాలని ఎల్డీఎఫ్ భావిస్తోంది. దేశవ్యాప్తంగా బీజేపీకి కాంగ్రెస్ సరైన ప్రత్యామ్నాయం కాదని, ఆ పార్టీ కూడా బీజేపీ సిద్ధాంతాలనే పరోక్షంగా అమలు చేస్తోందని చెప్పడం ద్వారా, కమ్యూనిస్టులు తమ భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. యలహంక ఘటన వారికి ఒక అద్భుతమైన రాజకీయ ఆయుధంగా దొరికింది. ఈ పరిణామం జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలోని డొల్లతనాన్ని కూడా బయటపెడుతోంది. ఢిల్లీలో చేతులు కలిపే నేతలు, రాష్ట్రాల స్థాయిలో మాత్రం ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నారు. వాయనాడ్ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీకి సీపీఎం మద్దతు ఇవ్వకపోవడం, ఇప్పుడు పినరయి విమర్శలు.. ఇవన్నీ భవిష్యత్తులో కూటమి ఐక్యతపై సందేహాలను లేవనెత్తుతున్నాయి. మొత్తానికి, బెంగళూరులో జరిగిన ఒక స్థానిక పాలనాపరమైన తప్పిదం, పక్క రాష్ట్రమైన కేరళలో అతిపెద్ద రాజకీయ అస్త్రంగా మారింది. కర్నాటక ప్రభుత్వం బాధితులకు న్యాయం చేసి, ఇళ్లు కట్టిస్తామని నష్ట నివారణ చర్యలు చేపట్టినప్పటికీ, పినరయి విజయన్ లేవనెత్తిన కాంగ్రెస్, సంఘ్ పరివార్ ఒక్కటే అనే నినాదం కేరళ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఇరకాటంలో పెట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బుల్డోజర్ రాజకీయాలు కేవలం ఇళ్లను కూల్చడమే కాదు, రెండు మిత్రపక్షాల మధ్య సంబంధాలను కూడా కూల్చేస్తున్నాయి అనడంలో సందేహం లేదు

## జాతీయ రహదారులపై పండగ రద్దీ

### అధికారులు అప్రమత్తంగా వుండాలి

### ట్రాఫిక్ ఆగడానికి వీల్లేదు మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్ సంక్రాంతి పండుగ సమయంలో నేషనల్ హైవేలపై ట్రాఫిక్ రద్దీ నివారణకు చేపట్టాల్సిన చర్యలపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.

మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ – విజయవాడ హైవే పై జనవరి 8 నుండి వాహన రద్దీ ఎక్కువ ఉంటుంది. సంక్రాంతికి వెళ్ళే వారికి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. పోయినసారి ఎదురైనా అనుభవాల దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకోవాలి. రోజుకు సుమారు లక్ష వాహనాల ప్రయాణం సాగుతుంది..దీనిపై అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. రేపు నేను తూప్రాన్ పేట్,అబ్దుల్లాపూర్ మెట్ ప్రాంతాల్లో ఫీల్డ్ విజిట్ చేస్తా. మెయిన్ గా ఎల్బీనగర్ నుండి వనస్థలిపురం,పనామా గోడౌన్,హయత్ నగర్,రామోజీ ఫిల్మ్ సిటీ ఈ ప్రాంతాల్లో వేలాది వాహనాలు రద్దీ ఏర్పడుతుంది..ఇక్కడ ఎట్టి పరిస్థితుల్లో ట్రాఫిక్ ఆగడానికి వీల్లేదు. పండుగ రద్దీ ఉన్న రోజుల్లో లేన్లు మూసే పనులు, భారీ యంత్రాలతో చేసే పనులు చేయొద్దు. అత్యవసరంగా చేయాల్సిన పనులు ట్రాఫిక్ తక్కువగా ఉండే రాత్రి వేళల్లో మాత్రమే చేయాలి. పండుగ మొదలుకానున్న తేదీకి ముందే రోడ్లపై ఉన్న మట్టి, నిర్మాణ సామగ్రి, యంత్రాలు పూర్తిగా తొలగించాలి. అన్ని రహదారి లేన్లు వాహనాల రాకపోకలకు పూర్తిగా అందుబాటులో ఉంచాలని అన్నారు.

రోడ్డు పనులు జరుగుతున్న ప్రతి చోట పగలు, రాత్రి స్పష్టంగా కనిపించే ట్రాఫిక్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. హై-విజిబిలిటీ కోన్లు, బారికేడ్లు ఏర్పాటు చేసి పనులు జరిగే ప్రాంతం, ట్రాఫిక్ వెళ్లే దారి స్పష్టంగా చూపాలి. ఎక్కడా ట్రాఫిక్కు అయోమయం కలిగించే ఏర్పాట్లు ఉండకూడదు. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లు, టోల్ ప్లాజాలు, కీలక ప్రాంతాల్లో అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలని సూచించారు.

సమీక్ష సమావేశంలో స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు,నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి,సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,ఔఊంఎ రీజినల్ అధికారి శివ శంకర్, ఓనీఖీఊ రీజినల్ అధికారి కృష్ణ ప్రసాద్,డీసీపీ జగదీశ్వర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఎస్పీ,పలువురు పోలీస్ ఉన్నతాధికారులు,ఆర్ అండ్ బి ఈ ఎన్సి లు జయభారతి,మోహన్ నాయక్,ఎస్.ఈ ధర్మారెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## జీవో 252లో కొన్ని సవరణలు చేయండి

### –మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం అభ్యర్థ న



జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవో పై చర్చించడంతో పాటు వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన తమ సంఘం ముఖ్యుల సమావేశం, 252జీవో ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జర్నలిస్టుల నుండి వ్యక్తం అవుతున్న అభ్యంతరాలు, జీవో లో లోటుపాట్లపై చర్చించి, కొన్ని సవరణలు అవసరమనే అభిప్రాయానికి వచ్చినట్లు మంత్రితో తెలిపారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని, ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్ లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవో లో సవరించాలని ఆయన కోరారు. కేబుల్ టీవీ ఛానెల్స్ కు సంబంధించి, జీవో లో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదరు మండలంలో ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సర్క్యూలేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. ప్రధా న పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్ కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడింగ్ లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవో లో పొందుపర్చాలని కోరారు. వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవో లో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని మంత్రిని ఆయన కోరారు. టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరిచేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వి.యాదగిరి, రాష్ట్ర కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, ఎం.డి.గౌస్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు ఉన్నారు. టీయూడబ్ల్యూజే సూచనలను పరిశీలిస్తాంజీవో 252పై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం లిఖిత పూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని, మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాలు శాఖ కమిషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టు సంఘాల అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు.

## శాంతి భద్రతలు అదుపులోనే..

## వార్షిక నివేదిక విడుదల చేసిన డీజీపీ




హైదరాబాద్, డిసెంబర్ 30: తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా దిగ్విజయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతలు కూడా శాంతి భద్రతలు కాపీ ఎలక్షన్స్ అన్ని నిష్పక్షపాతంగా జరిగేలా కాపాడామని డీజీపీ అన్నారు.

### మహిళా పోలీసులు భేష్..

తెలంగాణలో 509 మంది నక్సల్స్ లొంగిపోయారని.. వారిలో 481 మంది ఛత్తీస్‌గఢ్, 21 మంది తెలంగాణ, ఒకరు మహారాష్ట్ర, ఒకరు ఏపీ నక్సల్స్ ఉన్నారన్నారు. నాలుగు నేషనల్ లోక్ అదాలత్, 1 స్పెషల్ అదాలత్ నిర్వహించమన్నారు. 7 లక్షల కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించామని చెప్పారు. పోలీస్ శాఖను హైకోర్టు అభినందించిందని వెల్లడించారు. మూడు అంతర్జాతీయ ఈవెంట్స్ సక్సస్ ఫుల్‌గా నిర్వహించుకున్నామని తెలిపారు. తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా , తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్తా, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్గా షికా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి స్థానంలో తెలంగాణ..ట్రావెల్ సేఫ్ పేరుతో సీఐడీ నూతన యాప్ తీసుకొచ్చిందని.. మహిళలు, జర్నీ చేసే వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని సూచించారు. టూరిస్ట్ పోలీసులను ఈ ఏడాది లాంచ్ చేశామన్నారు. 80 మంది నియమించి.. టూరిస్ట్ ప్లేస్‌లో పోలీసులు ఎలా పని చేయాలనే దానిపై ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. డ్రగ్స్ కట్టడి కోసం ఈ ఏడాది ఈగల్ టీమ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంచ్ చేశారన్నారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు.

### సైబర్ నేరాలు తగ్గాయ్..

దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో 3 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణలో గత ఏడాదితో పోలిస్తే 2.33% క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2.28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 4 కేసులో మరణ శిక్షలు ఖరారు అయ్యాయని.. 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పండిందని తెలిపారు. ఫోక్సో కేసుల్లో 144 కేసుల్లో 154 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని.. అందులో ముగ్గురికి మరణ శిక్ష, 48 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడ్డాయని డీజీపీ పేర్కొన్నారు.

### రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్..

తెలంగాణలో డ్రగ్స్ కేసులు భారీగా పెరిగాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే 30 శాతం డ్రగ్స్ కేసులు పెరిగినట్లు చెప్పారు. వేరే రాష్ట్రాల్లో ఉన్న నిందితులను ఈగల్ టీమ్ పట్టుకొస్తోందన్నారు. ఈగల్ టీమ్ ఈ ఏడాది రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్ చేసిందని అన్నారు. నమ్మక ద్రోహం కేసులు తెలంగాణలో 23 శాతం పెరిగాయన్నారు. ఐపీసీ సెక్షన్ కింద కేసులు 7.83 % పెరిగాయని.. అలాగే మహిళలపై దాడులు కేసులు 2.90 % పెరిగాయని అన్నారు. 248 మంది మహిళల హత్యలకు గురైయ్యారని తెలిపారు. రేప్ కేసులు 13% తగ్గిందని, కిడ్నాప్‌లు 10% , వేధింపులు కేసులు 9% తగ్గాయని అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ ఏడాది 23% రికవరీ చేసిందని... రూ. 246 కోట్లు రికవరీ అయినట్లు తెలిపారు. 25,500 మంది బాధితులకు రూ.159 కోట్లు రీ ఫండ్ చేసినట్లు తెలిపారు. సీఐడీ విచారణలో నయీమ్ కేసు..ప్రైవేటు సంస్థల్లో మహిళల కోసం కమిటీలు ఏర్పాటు చేశామని.. పోష్ యాక్ట్‌ను తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో ఈ ఏడాది ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నామని.. ఇందులో 18 నుంచి 35 ఏళ్ళ లోపు ఉన్న వారు హాజరువుతారని తెలిపారు. టీజీ ఆర్టీసీ డ్రైవర్లను ఈ ఏడాది పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పరీక్ష నిర్వహించామన్నారు. నయీమ్ కేసు సీఐడీ విచారణలో ఉందన్నారు. నయీమ్ కేసులో సీజ్ అయిన ల్యాండ్స్, చాలా మంది అమ్మాలని ప్రయత్నం చేశారని తెలిపారు. నయీమ్ లాండ్స్‌పై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. ఆ ల్యాండ్ ఎవరూ కొనవద్దని, అమ్మవద్దని ఆదేశాలు ఉన్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు..

# పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్ లలో చేపడుతున్న మౌలిక సదుపాయాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు,మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వంద శాతంగా ఉండాలని, వివిధ సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులను ముందుగానే గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధతో బోధన చేపట్టాలని సూచించారు,పాఠశాలల్లో ఈజీఎస్ కింద మంజూరైన మరుగుదొడ్లన్నింటినీ వెంటనే గ్రౌండింగ్ చేయాలని, రెండు రోజుల్లో ఏజెన్సీలను గుర్తించి, రెండు నెలల లోపు అన్ని టాయిలెట్లు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పనులను పంచాయతీరాజ్ శాఖ మిషన్ మోడ్‌లో చేపట్టాలని, ఎప్పటికప్పుడు ఫాలప్ చేసి పూర్తి చేయించాల్సిన బాధ్యత ఎంఈఓలదని స్పష్టం చేశారు,వినియోగించిన నిధులకు సంబంధించి యూసీలను ఎప్పటికప్పుడు సమర్పించాలన్నారు.వినియోగంలో ఉన్న మరుగుదొడ్ల వివరాలను సంబంధిత పోర్టల్‌లో తప్పనిసరిగా అప్డేట్ చేయాలని, వినియోగంలో లేని మరుగుదొడ్లను మరమ్మత్తులు చేపట్టి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే స్కూల్ మెయింటెనెన్స్ గ్రాంట్, శానిటేషన్ గ్రాంట్‌లను పూర్తిస్థాయిలో వినియోగించాలన్నారు,పి.ఎం.శ్రీ పాఠశాలల కింద మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో పారదర్శకంగా వినియోగించాలన్నారు,పి.ఎం.శ్రీ పాఠశాలల్లో హౌస్ కమిటీలను ఏర్పాటు చేయాలని,ఎంఈఓలు వ్యక్తిగతంగా పర్యవేక్షణలో పాల్గొనాలని తెలిపారు. విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్స్, ఎక్స్‌పోజర్ విజిట్స్ నిర్వహించడంతో పాటు క్రీడా పరికరాల కొనుగోలు, క్రీడల నిర్వహణ వంటి అంశాలకు నిధులను సమర్థవంతంగా వినియోగించాలన్నారు, కేజీవీబీలు, టీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్ పాఠశాలల్లో ఈజీఎస్ కింద చేపడుతున్న టాయిలెట్లు, కిచెన్ షెడ్లు, మరమ్మత్తుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఎంఈఓలు తమ పరిధిలోని అన్ని పాఠశాలలను నిరంతరం సందర్శించి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు,ఎం ఆర్ సెంటర్లకు ఒక ప్రొజెక్టర్, స్క్రీన్, స్పీకర్ యూనిట్ ను అందిస్తున్నామని, వాటితో మొదటగా రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రేరణాత్మక సినిమాలు ప్రదర్శించి స్ఫూర్తి కలిగించాలన్నారు. అనంతరం అన్ని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లోనూ ఈ కార్యక్రమాన్ని విస్తరించాలని సూచించారు. ఇవే యూనిట్లను కాంప్లెక్స్ మీటింగ్స్, టీచర్ల ట్రైనింగ్స్‌కు కూడా వినియోగించుకోవచ్చన్నారు,ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 52 రోజుల ప్రత్యేక తరగతుల కార్యాచరణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,డీఆర్‌డీఓ జ్యోతి, డీఈఓ వెంకటేశ్వర్లు,ఎంఈఓలు,ఈడబ్ల్యూడీఐసీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, హెడ్‌మాస్టర్లు,సెక్టర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా నిరంతరంగా కొనసాగుతుంది రైతులు ఆందోళన చెందవద్దు: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/ జిల్లాలో యూరియా ఎరువుల సరఫరా ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.జిల్లాలోని అన్ని పిఏసిఎస్ సహకార సంఘాలు, అగ్రో కేంద్రాలు, ఎచ్ ఏ సి ఏ,డిసిఎంఎస్,కేంద్రాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా సరిపడి నంత స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో మొత్తం 4,766 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇందులోసహకార సంఘాల వద్ద 444 మెట్రిక్ టన్నులు,ప్రైవేట్ డీలర్ల వద్ద 502 మెట్రిక్ టన్నులు,మార్క్‌ఫెడ్ బఫర్ స్టాక్ 3,819 మెట్రిక్ టన్నులు ఉన్నాయని పేర్కొన్నారు.యూరియా సరఫరా విడతల వారీగా కొనసాగించబడుతున్నందున రైతులు ఎటువంటి ఆందోళనకు, అపోహలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యూరియా పంపిణీ సక్రమంగా జరిగేలా అందరు ఏ డి ఎ లు, ఏవోలు, ఏఈఓ లు అందుబాటులో ఉండి నిరంతరం పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు వెల్లడించారు.రైతులందరూ ప్రశాంతత తో అవసరమైన మేరకు యూరియా కొనుగోలు చేయాలని కోరారు. అనవసరంగా అధికంగా కొనుగోలు చేయకుండా సహకరించాలని సూచించారు. యూరియా సరఫరా, పంపిణీ ప్రక్రియను పర్యవేక్షిస్తూ, రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

## కేఫ్ మజా సెంటర్ ను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగేందర్







**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 30 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం నందు నూతనంగా ఏర్పాటు చేసిన కేఫ్ మజా సెంటర్ ని ప్రారంభించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యమైన ఫుడ్ సరసమైన ధరలకు అందించి ప్రజల అభిమానం పొందాలని ఖమ్మంలో కూడా హైదరాబాద్ తరహా ఫుడ్ సెంటర్ ను ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు రఘునాథపాలెం ప్రెసిడెంట్ కృష్ణారావు వెంకటాయపాలెం ప్రెసిడెంట్ ఆదినారాయణ కాంగ్రెస్ నాయకులు అభిమానులు బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మంలో Green Fortune UPVC windows and doors షోరూమ్ ను ప్రారంభించిమాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం








**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్30 (ప్రజాబలం)** ఖమ్మం నగరంలో శ్రీశ్రీ సర్కిల్ పరిధిలో Green Fortune UPVC windows and doors షోరూమ్ ను ప్రారంభించిన మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మంలో హైదరాబాద్ తరహా డోర్స్ అండ్ విండోస్ షోరూం ఏర్పడడం గర్వించ విషయం అని తెలియజేశారు ఈ సందర్భంగా షోరూం నిర్వాహకుడు నవీన్ Roy కు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ప్రత్యేకంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగేందర్ ను సంస్థ నిర్వాహకుడు నవీన్ రాయ్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వల్ల రాజు కాంగ్రెస్ నాయకులు బంధువుల అభిమానులు సంస్థ ప్రతినిధులు కార్పెంటర్స్ వెంచర్ బిల్డర్స్ తదితరులు పాల్గొన్నారు

# స్టూడెంట్ వెల్ నెస్ ప్రోగ్రాం తో వ్యక్తిత్వ వికాసం మెరుగుపడాలి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జిల్లా ప్రజాబలం ప్రతినిధి డిసెంబర్30:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు, అన్ని సంక్షేమ గురుకుల పాఠశాలలు,కళాశాలల్లో నిర్వహించే స్టూడెంట్ వెల్ నెస్ కార్యక్రమంతో విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం మెరుగుపరిచే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అన్ని సంక్షేమ గురుకుల విద్యాలయాల్లోని విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే స్టూడెంట్ వెల్ నెస్ కార్యక్రమం నిర్వహణపై వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల, కళాశాల నుండి ఇద్దరు ఉపాధ్యాయులు, అధ్యాపకులకు స్టూడెంట్ వెల్ నెస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో వ్యక్తిత్వ (మానసిక) వికాసాన్ని పెంపొందించే అంశాలను తెలియజేసేందుకు ఓరియంటేషన్ ప్రోగ్రాంను బుధవారం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో వికాసాన్ని పెంపొందించేందుకు అధికారులు ప్రశ్నావళిని రూపొందించాలన్నారు. ఫ్రెండ్లీ టీచర్స్ ను ఓరియంటేషన్ ప్రోగ్రాం కోసం అధికారులు ఎంపిక చేయాలన్నారు. ప్రతి పాఠశాల, కళాశాలలో విద్యార్థుల ప్రవర్తనారీతులపై అవగాహన ఉన్నవారిని ఓరియంటేషన్ ప్రోగ్రాం కు హాజరయ్యే విధంగా అధికారులు చూడాలన్నారు. స్టూడెంట్ వెల్ నెస్ పై శిక్షణ కార్యక్రమం జనవరి 5 వరకు జరుగుతుందన్నారు. ఐదో తేదీ నుండి అంతర్గతంగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాస స్థాయిలను పెంపొందించుటకు తీసుకోవాల్సిన చర్యలపై, వారి వారి వ్యక్తిత్వ వికాసం మెరుగు పడిన అంశాలను మూల్యాంకనం చేసి భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డీఐఈవో గోపాల్, విద్యా శాఖ సీఎంవో సుదర్శన్ రెడ్డి, డీడబ్ల్యూవో జయంతి, మైనారిటీ వెల్ఫేర్ అధికారి కె. ఏ. గౌస్ హైదర్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ప్రేమకళ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ఎంజెపీఎస్ డీసీవో ప్రసాద్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్, బీసీ అభివృద్ధి అధికారి నరసింహ స్వామి, డిసివో ఉమా మహేశ్వరి,వివిధ పాఠశాల కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి లో అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మ్యాజిస్ట్రేట్



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 30:** ఉప్పల్ లోని మేడిపల్లి లో అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ ఆవరణలో మూడు కోర్టు హాలులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టులను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి, జిల్లా కలెక్టర్ మను చౌదరి లతో కలిసి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అమరేందర్ రెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాలుష్య రహిత హైదరాబాద్ మహానగరమే లక్ష్యం

ఆ దిశగా పూర్తిస్థాయి ప్రళ
నెలకు మూడు రోజులు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్
ప్రతీ పదిరోజులకు గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్
కొత్త జోనల్ కమిషనర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం



హైదరాబాద్ మహానగరాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు పూర్తిస్థాయి ప్రళన చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్ మెంట్ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. తెలంగాన రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకునేందుకు ఇటీవల గ్లోబల్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేసుకున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమి (జఖ=జు) ఏరియాను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇప్పటికే క్యూర్( జఖ=జు) పరిధిలోని సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్వ్యవస్థీకరించామని, పరిపాలనను పట్టాలెక్కించాలనేదే తమ ఆలోచన అని సీఎం తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్ ను ప్రళన చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకుందని, హైదరాబాద్ నగరంలో అత్యంత సంక్లిష్టమైన చెత్త నిర్వహణ సమస్యను సమర్థవంతంగా అధిగమించాలన్నారు. సిటీలో కాలుష్య నియంత్రణకు అవసరమైన పూర్తిస్థాయి ప్రళన తీసుకుంటున్నామని, సిటీలో ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని నిర్ణయించామన్నారు. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలని సూచించారు. క్యూర్ పరిధిలో డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో ఈవీ బస్సులు, ఆటోలను తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త జోనల్ కమిషనర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు ఫీల్డ్ లో ఉండాల్సిందేనని, జోన్ ల వారీగా సంబంధిత సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జోనల్ కమిషనర్ లదేనని స్పష్టం చేశారు. చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. నెలకు మూడు రోజులు శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించడా, రోడ్లపై గుంతలు కనిపించకుండా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించాలన్నారు. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్ కుకోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలను అందించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. జనన మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువ పత్రాల జారీకి టెక్నాలజీని ఉపయోగించుకోవాలన్నారు. ఆన్ లైన్ టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని తెలిపారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, అపార్ట్ మెంట్ అసోసియేషన్ లతో కమ్యూనికేషన్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. సుపరిపాలనతో పాటు స్మార్ట్ గవర్నెన్స్ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. క్యూర్ ఏరియాలో విభాగాల అధికారులను బాధ్యత స్పెషల్ సీఎస్ సమన్వయం చేసుకుంటారని తెలిపారు. దోమల నివారణ, అంటువ్యాధులు ప్రబలకుండా జోనల్ కమిషనర్ చర్యలు చేపట్టాలని, ప్రతీ పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని జోనల్ కమిషనర్లకు సీఎం సూచించారు. ప్రతీ నెలకు ఒకసారి స్వయంగా సమీకోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని టల్స్ లో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘించకుండా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. క్యూర్ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలకు అందుబాటులో ఉన్న స్థలాన్ని కేటాయించి భవనాలు నిర్మించాలన్నారు. అద్దె భవనాల నుంచి సొంత భవనాలకు కార్యాలయాలను తరలించాలని అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిలోని 12 జోన్లలో చెరువులు, కుంటలు, నాలాలను పూర్తిగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఆక్రమణలను తొలగించి వర్షాకాలంలో వరదలతో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద చెరువులను గుర్తించి వాటిని పునరుద్ధరించి యాక్టివిటీ జోన్స్ గా అభివృద్ధి చేయాలని సూచించారు. జనవరి నుంచి ప్రతీ ఒక్కరూ ఫీల్డ్ ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే నగరం భవిష్యత్ మారుతుందన్నారు. ప్రతీ నెలకు ఒకసారి జోనల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. ఈ సమీ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సెక్రటరీ మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కర్ణన్, హెచ్ఎండబ్ల్యూఎస్ ఎండీ అశోక్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎఫ్ సీ డీఏ కమిషనర్ శశాంక, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జోనల్ కమిషనర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైస్పీడ్ కనెక్టివిటీతో ట్రాఫిక్ ఫ్రీ ట్రంక్ రోడ్లు

అమరావతి, డిసెంబర్ 30, ఆధునిక సౌకర్యాలతో ప్రధాన రహదారుల నిర్మాణం వేగవంతమైంది. హైస్పీడ్ కనెక్టివిటీ లక్ష్యంగా, 50-60 మీటర్ల వెడల్పుతో ఆర్టీరియల్ రహదారులను నిర్మిస్తున్నారు. ఈ-11, ఈ-13, ఈ-15 రహదారులను జాతీయ రహదారి 16తో అనుసంధానం చేస్తున్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డు (ఈ-3) నిర్మాణం, వరద నీటి నియంత్రణ వ్యవస్థ, తాగునీటి పైపులు, డ్రైనేజీ, విద్యుత్, ఇంటర్నెట్ కేబుల్స్ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రధాన రహదారుల నిర్మాణం వేగవంతమైంది. రాబోయే వందేళ్ల అవసరాలకు తగ్గట్టుగా.. ట్రాఫిక్ సమస్యలు లేకుండా విశాలంగా, ఆధునిక సౌకర్యాలతో ఈ రోడ్లను నిర్మిస్తున్నారు. హైస్పీడ్ కనెక్టివిటీతో పాటుగా అందించడమే లక్ష్యంగా ఈ రోడ్లు నిర్మిస్తున్నారు. ట్రాఫిక్ జామ్ అవ్వకుండా ఉండేందుకు 50 నుంచి 60 మీటర్ల వెడల్పుతో ఆర్టీరియల్ రహదారులను నిర్మిస్తున్నారు. ఆర్టీరియల్ రహదారులు అంటే నగరంలో ముఖ్యమైన ప్రాంతాలను కలిపే ప్రధాన రహదారులు. భవిష్యత్తులో వచ్చే ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ పనులు చేపడుతున్నారు. రోడ్లు చాలా విశాలంగా, అన్ని ఆధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్నారు.అమరావతిలో రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి అనేక రహదారుల నిర్మాణం జరుగుతోంది. ఈ-11, ఈ-13, ఈ-15 రహదారులను జాతీయ రహదారి 16తో అనుసంధానం చేస్తున్నారు. అమరావతికి సులభంగా చేరుకోవడానికి, 9 వరుసలతో కూడిన సీడ్ యాక్సెస్ రోడ్డు (ఈ-3)ను నిర్మిస్తున్నారు. ఈ రహదారుల కింద వరద నీటిని అదుపు చేసే వ్యవస్థ, తాగు నీటి పైపులు, డ్రైనేజీ, విద్యుత్తు లైన్లు, ఇంటర్‌నెట్ కేబుల్స్ వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులన్నీ చాలా వేగంగా జరుగుతున్నాయి. ఎన్-7 రహదారిపై ఒక వంతెన నిర్మాణం కూడా జరుగుతోంది. అనంతవరం అనే ప్రాంతం దగ్గర ఈ-5 రోడ్డు నిర్మాణం కూడా వేగంగా పురోగమిస్తోంది. ఈ-3 రోడ్డును ప్రకాశం బ్యారేజ్ దగ్గర మంగళగిరి రోడ్డుతో కలపాలని ఏడీసీఎల్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పనులను 2026 ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి చేయాలని అనుకుంటున్నారు. దీని కోసం తాడేపల్లి దగ్గర ఒక స్టీల్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు.ఏడాదిలో ప్రధాన రహదారులన్నీ ఒక రూపు సంతరించుకుంటాయి. ప్రస్తుతం ట్రంక్ రోడ్లు నిర్మాణాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు పనులు వేగంగా జరుగుతున్నాయి. ట్రంక్ రోడ్లు అంటే ప్రధానమైన, ఎక్కువ రద్దీ ఉండే రహదారులు. ఈ రహదారుల నిర్మాణంతో పాటు, వాటి కింద అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు' అని ఏడీసీఎల్ సీఈ తెలిపారు.

## వైసీపీ అంటే అంతే...

### విరాళాల జోరు

కడప, డిసెంబర్ 30, రాజకీయాల్లో అధికారం ఎక్కడ ఉంటే అక్కడ నిధుల ప్రవాహం ఉండటం సహజం. కార్పొరేట్ సంస్థలైనా, వ్యక్తిగత దాతలైనా అధికార పార్టీ వైపే మొగ్గు చూపుతుంటారు. కానీ, ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రంలో ఈ సహజ సూత్రం తలకిందులైంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఘోర పరాజయాన్ని చవిచూసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, విరాళాల సేకరణలో మాత్రం అధికార కూటమికి అందనంత ఎత్తులో నిలిచింది. ఎన్నికల సంఘానికి సమర్పించిన 2024-25 వార్షిక నివేదిక గణాంకాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి.2024 ఎన్నికల్లో వైసీపీ కేవలం 11 సీట్లకే పరిమితమై, ప్రతిపక్ష హోదాను కూడా దక్కించుకోలేకపోయింది. పార్టీ పని అయిపోయిందంటూ విశ్లేషణలు వెలువడ్డాయి. కానీ, ఆర్థికంగా ఆ పార్టీకి ఉన్న బలం ఏమాత్రం తగ్గలేదని తాజా లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో వైసీపీకి ఏకంగా రూ.140.03 కోట్ల విరాళాలు వచ్చాయి. మరోవైపు, అఖండ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీకి ఈ కాలంలో వచ్చిన విరాళాలు రూ.83 కోట్లు మాత్రమే. ఇక కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీకి రూ.25.33 కోట్లు సమకూరాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. అధికారంలో ఉన్న టీడీపీ, జనసేన రెండు పార్టీల విరాళాల మొత్తం రూ.108 కోట్లు కలిపినా, ఒక్క వైసీపీకి వచ్చిన విరాళాల కంటే తక్కువే కావడం గమనార్హం.సాధారణంగా ఎన్నికల సంవత్సరం లేదా అధికారం మారిన కొత్తలో పాలక పక్షానికి విరాళాలు వెల్లువలా వస్తాయి. కానీ, టీడీపీ విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంది. 2023-24తో పోల్చితే, టీడీపీ అధికారంలోకి వచ్చిన 2024-25లో ఆ పార్టీకి వచ్చిన విరాళాలు తగ్గడం విస్మయం కలిగిస్తోంది. దీనిపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఎన్నికల ఫలితాలు వచ్చే వరకూ అంటే జూన్ 2024 చాలా మంది దాతలు తటస్థంగా ఉండటం లేదా అప్పటికే అధికారంలో ఉన్న వైసీపీ గెలుస్తుందనే అంచనాతో ఆ పార్టీకే నిధులు మళ్లించి ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ గణాంకాలు కేవలం ఎన్నికల తర్వాత వచ్చినవే కాకుండా, ఎన్నికల ముందు ఏప్రిల్-మే 2024 సమయంలో ఇచ్చినవి కూడా కలిపి ఉంటాయని గమనించాలి.విరాళాల విషయంలో తమకు లభించిన ఆధిక్యాన్ని వైసీపీ ఒక నైతిక విజయంగా చెప్పుకుంటోంది. ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ, తమ పార్టీపై ప్రజలకు, పారిశ్రామికవర్గాలకు, అభిమానులకు నమ్మకం సడలలేదని ఈ నిధులే నిదర్శనమని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వచ్చిన ఈ విరాళాలు, క్యాడర్ లో జోష్ నింపడానికి ఉపయోగపడుతున్నాయి. భవిష్యత్తులో పార్టీని బలోపేతం చేయడానికి, న్యాయపరమైన పోరాటాలకు, సంస్థాగత నిర్మాణం కోసం ఈ నిధులు ఉపయోగపడతాయని వారు భావిస్తున్నారు.

# సాలూరుకు ట్రైన్ కల తీరినట్టేనా

విజయనగరం, డిసెంబర్ 30, ఉత్తరాంధ్ర ప్రాంతానికి రైలు కనెక్టివిటీ ఉంది.. కానీ ఆ చిన్న పట్టణానికి మాత్రం రైల్వే స్టేషన్ ఉన్నా ప్రజలు రైలు కోసం ఎదురు చూస్తున్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు రైల్వే స్టేషన్‌కు రైలు నడిపేందుకు ట్రయల్ రన్ నిర్వహించి ఏడాది దాటినా.. ఇప్పటి వరకు రైలు సేవలు ప్రారంభం కాలేదు. కరోనా సమయంలో నిలిపివేసిన రైలు బస్సును కూడా పునరుద్ధరించలేదు.. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు.గతంలో సాలూరు, బొబ్బిలి పట్టణాల మధ్య రైలు బస్సు సేవలు అందుబాటులో ఉండేవి. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో ఉండే ఈ సేవలు కూలీలకు, పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండేవి. విద్యార్థులు కూడా బొబ్బిలికి వెళ్లి ఉన్నత విద్యను అభ్యసించేవారు. సాలూరు, బొబ్బిలి ప్రాంతాల నుంచి విశాఖ, విజయనగరం ప్రాంతాలకు ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేవారు. అయితే, కరోనా కాలం నుంచి ఈ రైలుబస్సు సేవలను పూర్తిగా నిలిపివేశారురైలు బస్సు సేవలు నిలిచిపోవడంతో, ఈ రెండు పట్టణాల మధ్య ఉన్న అనేక గ్రామాల ప్రజలు విశాఖ, విజయనగరం వంటి నగరాలకు ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా, సాలూరు-బొబ్బిలి రైలుబస్సు సేవలు పునరుద్ధరించబడలేదు. ఈ నేపథ్యంలో, రైలుబస్సు సేవలను తిరిగి ప్రారంభించాలని ప్రజలు రైల్వే అధికారులను, కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ సేవలను పునరుద్ధరిస్తే, ఎంతో మంది ప్రయాణికులకు ఉపశమనం లభిస్తుంది.సాలూరు నుంచి రాయగడ, విశాఖపట్నం వరకు రైలు నడపాలని 2018లో స్థానికులు కోరడంతో రైల్వే అధికారులు స్పందించారు. స్టేషన్ అభివృద్ధి, రోడ్డు పనులు, షెల్టర్ ఏర్పాటు, విద్యుత్ లైన్ పనులకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేశారు. గతేడాది అక్టోబరులో ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించినా, ఏడాది గడిచినా రైలు సేవలు ప్రారంభం కాలేదు. దీంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.2018లో సాలూరుకు వారు రైలు కోసం రిక్వెస్ట్ చేశారు. సాలూరు నుంచి రాయగడ, విశాఖపట్నం వరకు రైలు నడపాలని వారు కోరారు. వారి అభ్యర్థన మేరకు, అప్పటి డీఆర్ఎం సాలూరు స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ అభివృద్ధి, దండిగాం రోడ్డు, కొత్త షెల్టర్ ఏర్పాటు, విద్యుత్ లైన్ పనుల కోసం నిధులు మంజూరు చేశారు.

ఈ పనులన్నీ పూర్తయ్యాయి. గత ఏడాది అక్టోబరు మొదటి వారంలో విశాఖపట్నం నుంచి సాలూరు రైల్వే స్టేషన్‌కు ఒక రైలు ట్రయల్ రన్ నిర్వహించారు. ఆ రైలు కూత విని పట్టణ ప్రజలు ఎంతో సంతోషించారు. పెద్ద సంఖ్యలో రైల్వే స్టేషన్‌కు చేరుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

అయితే, ట్రయల్ రన్ పూర్తయి సంవత్సరం దాటినా, రైలు సేవలు మాత్రం ప్రారంభం కాలేదు. దీంతో ప్రజలు పెట్టుకున్న ఆశలు అడియాశలయ్యాయి.

# పాపం.. ప్రవీణ్ ప్రకాష్...

అమరావతి, డిసెంబర్ 30, ఏపీ కేడర్‌కు చెందిన మాజీ ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్న తర్వాత, తిరిగి సర్వీసులోకి రావాలని కోరుకుంటూ చేస్తున్న ప్రయత్నాలు ఇప్పుడు రాజకీయ, అధికార వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. ఒకప్పుడు చక్రం తిప్పిన ఈ అధికారి, ఇప్పుడు తన నిర్ణయంపై పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ మీడియా ముందు వాపోవడానికి కారణం పోస్టింగ్ కోసమేనని అంటున్నారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో అత్యంత శక్తివంతమైన అధికారిగా వెలుగొందిన ప్రవీణ్ ప్రకాష్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విఆర్ఎస్ నిర్ణయం తీసుకున్నారు. తన లేఖను సచివాలయం పోస్ట్ బాక్స్‌లో వేసి వెళ్ళిపోవడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఆరేళ్ల సర్వీసు ఉండగానే తీసుకున్న ఈ నిర్ణయం తప్పని ఆయనకు ఏడాదిన్నర తిరగకముందే అర్థమైనట్లు కనిపిస్తోంది. ఇటీవల ఆయన వివిధ మీడియా సంస్థలకు ఇంటర్వ్యూలు ఇస్తూ, తాను చేసిన తప్పులను ఒప్పుకోవడం, క్షమాపణలు కోరడం చూస్తుంటే.. ఆయనకు మళ్లీ ఐఏఎస్ హోదా కావాలనే ఆరాటం స్పష్టంగా కనిపిస్తోంది.నిబంధనల ప్రకారం, ఒక ఐఏఎస్ అధికారి సమర్పించిన విఆర్ఎస్ దరఖాస్తును ప్రభుత్వం ఆమోదించి, సదరు అధికారి రిలీవ్ అయిన తర్వాత దానిని వెనక్కి తీసుకోవడం అత్యంత క్లిష్టమైన ప్రక్రియ. సాధారణంగా విఆర్ఎస్ అమల్లోకి రాకముందే దానిని ఉపసంహరించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఒకసారి ప్రభుత్వం రాజీనామాను లేదా విఆర్ఎస్‌ను ఆమోదించిన తర్వాత, దానిని రద్దు చేసి తిరిగి సర్వీసులోకి తీసుకోవడం అనేది అరుదుగా, అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే జరుగుతుంది. దీనికి కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ అనుమతితో పాటు రాష్ట్ర ప్రభుత్వ బలమైన సిఫార్సు అవసరం.ప్రవీణ్ ప్రకాష్ సర్వీసులో ఉన్నప్పుడు తన తోటి ఐఏఎస్ అధికారులతో ప్రవర్తించిన తీరు ఇప్పుడు ఆయనకు పెద్ద శాపంగా మారింది. గత ప్రభుత్వంలో ఆయన అతి వల్ల ఇబ్బందులు పడ్డ అధికారులు, అవమానాలకు గురైన వారు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పోస్టుల్లో ఉన్నారు. ప్రవీణ్ ప్రకాష్ వల్ల ఇబ్బందులకు గురైన సహచర అధికారులు, ఆయనను మళ్లీ వ్యవస్థలోకి రానివ్వడానికి ఏమాత్రం ఆసక్తి చూపడం లేదు. ఒక అధికారిపై ఇతర అధికారులందరిలోనూ ఇంత వ్యతిరేకత ఉండటం ఆయన పునరాగమనానికి ప్రధాన అడ్డంకిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాధారణంగా అధికారుల పట్ల కక్షసాధింపు ధోరణితో ఉండరు. గతంలో చంద్రబాబుకు ప్రవీణ్ ప్రకాష్ సన్నిహితంగా పనిచేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే, గత ఐదేళ్లలో ఆయన వ్యవహరించిన తీరు, వ్యవస్థలను ప్రభావితం చేసిన విధానం చంద్రబాబుకు కూడా తెలుసు. ఇప్పుడు ఆయన పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఆయనను మళ్లీ చేరదీస్తే అది ఇతర అధికారులకు తప్పుడు సంకేతాలు పంపుతుందనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతానికి ప్రవీణ్ ప్రకాష్ చేస్తున్న ప్రయత్నాలు అరణ్య రోదనగానే కనిపిస్తున్నాయి. ఒక అధికారిగా ఆరేళ్ల సర్వీసును వదులుకుని బయటకు వచ్చిన తర్వాత, ఇప్పుడు మీడియా వేదికగా తన బాధను చెప్పుకోవడం వల్ల సానుభూతి కంటే విమర్శలే ఎక్కువగా వస్తున్నాయి. ప్రభుత్వం ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకునే అవకాశాలు దాదాపు శూన్యమని సచివాలయ వర్గాలు భావిస్తున్నాయి. అటు నిబంధనలు సహకరించకపోవడం, ఇటు రాజకీయంగానూ, అధికారికంగానూ మద్దతు లేకపోవడంతో ప్రవీణ్ ప్రకాష్ వీఆర్ఎస్ అధికారి హోదాలోనే మిగిలిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. ట్రయల్ రన్ నిర్వహించిన అధికారులు ఇప్పటివరకు రైలు ఎప్పుడు వస్తుందనే దానిపై స్పష్టమైన ప్రకటన చేయలేదు. ఈ ఏడాది ఫిబ్రవరిలో బొబ్బిలి, పార్వతీపురం రైల్వే స్టేషన్‌లను సందర్శించిన రైల్వే ఉన్నతాధికారులు, మే నెలలో సాలూరుకు రైలు వస్తుందని చెప్పారు.

కానీ, ఆ మాట కూడా తప్పింది. ఏడాది పూర్తవుతున్నా రైలు సేవలు పునరుద్ధరించకపోవడంపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు, కేంద్రం స్పందించి రైలును నడపాలంటున్నారు. తమ ప్రయాణ అవసరాలు తీర్చే రైలు సేవలను త్వరగా ప్రారంభించాలని కోరుతున్నారు.

# దేశంలో 880 టన్నుల బంగారం



ముంబై, డిసెంబర్ 30, (న్యూస్ పల్స్) మన దేశంలో బంగారానికి ఎంత డిమాండ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. చైనా తర్వాత ఎక్కువగా బంగారాన్ని వినియోగించే దేశంగా భారత్ ఉంది. ఈ క్రమంలోనే ప్రస్తుతం దేశ ప్రజల వద్ద ఉన్న బంగారం విలువ.. ఏకంగా దేశ జీడీపీనే మించిపోయిందని తెలుస్తోంది. ప్రజల వద్దే కాకుండా ఇంకా రిజర్వ్ బ్యాంక్ దగ్గర కూడా బంగారం నిల్వలు విశేషంగా ఉన్నాయని చెప్పొచ్చు. ఇదంతా కలిపితే ఇంకా ఎక్కువే ఉంటుందిబంగారానికి.. భారతీయులకు విడదీయరాని సంబంధం ఉంది. పురాతన కాలం నుంచి భారతీయులకు బంగారం అంటే అమితమైన ఆసక్తి. ముఖ్యంగా మహిళలు బంగారు ఆభరణాల్ని విశేషంగా కొనుగోలు చేసి ధరిస్తుంటారు. పండగలు, శుభకార్యాలు, వివాహాలు ఇతర ప్రత్యేక సందర్భాల సమయంలో డిమాండ్ మరింత ఎక్కువగా ఉంటుంది. బంగారు ఆభరణాలు మహిళల అందాన్ని మరింత పెంచుతుందని చెబుతుంటారు. సమాజంలో హోదాను కూడా ప్రతిబింబిస్తుంది. అందుకే.. ప్రతి ఇంట్లో ఎంతో కొంత బంగారం ఉంటుంది. అనిశ్చితి, సంక్షోభాల వేళ బంగారం సురక్షితమైన పెట్టుబడి సాధనంగా పనిచేస్తుందని నమ్ముతారు. అందుకే.. తమ దగ్గర ఉన్న డబ్బుతో చిన్న చిన్న మొత్తాల్లో కూడా కొనుగోలు చేసి కూడబెడుతుంటారు. అయితే ఇప్పుడు భారతీయుల వద్ద ఉన్న బంగారం విలువ .. సరికొత్త మైలురాయిని తాకింది.ప్రజల వద్ద ఉన్న మొత్తం బంగారం విలువ.. ఇప్పుడు భారత స్థూల దేశీయోత్పత్తినే మించిందని తెలుస్తోంది. ఇటీవలి కాలంలో బంగారం ధరలు విపరీతంగా పెరిగిన సంగతి తెలిసిందే. దీంతో ప్రజల ఇంట్లో ఉన్న బంగారం విలువ కూడా విపరీతంగా పెరిగిందని చెప్పొచ్చు. భారతీయ ప్రజల వద్ద సుమారుగా 34 వేల నుంచి 35 వేల టన్నుల వరకు బంగారం నిల్వలు ఉన్నాయని అంచనా.ఇంటర్నేషనల్ మార్కెట్లో కిలో బంగారం ధర 1,46,000 డాలర్ల మార్కు దాటింది. ఇదే టన్నుకు (1000 కిలోలు) చూస్తే దీని విలువ 14,60,00,000 డాలర్లకు చేరుకుంది. 34,500 టన్నుల బంగారం ధర చూసినా ఇది సుమారు 5 ట్రిలియన్ డాలర్ల మార్కును అధిగమించింది. ట్రిలియన్ అంటే లక్ష కోట్లు. అంటే ప్రజల వద్ద బంగారం విలువ 5 లక్షల కోట్ల డాలర్ల మార్కు దాటేసింది. ఇది భారత కరెన్సీలో చూస్తే సుమారు రూ. 450 లక్షల కోట్లుగా ఉంటుంది. ఇక మన దేశ జీడీపీ 4 ట్రిలియన్ డాలర్లుగా ఉందని అంచనా. ఇది దాదాపు రూ. 360 లక్షల కోట్ల వరకు ఉంటుందని చెప్పొచ్చు. అంటే.. జీడీపీ కంటే భారత ప్రజల దగ్గర ఉన్న బంగారం విలువ దాదాపు 1.25 రెట్లు ఎక్కువగా ఉంది. ఈ అక్టోబర్ నెలలో భారతదేశ జీడీపీలో భారతీయుల దగ్గర ఉన్న బంగారం విలువ 88.8 శాతంగా ఉండగా.. ఇటీవల బంగారం రేట్లు విపరీతంగా పెరగ్గా ఇప్పుడు జీడీపీనే మించిపోయిందని చెబుతున్నారు. భారత్ తమ అవసరాల కోసం, ప్రజల డిమాండ్‌కు తగ్గట్లుగా అందుబాటులో ఉంచేందుకు ఎక్కువగా బంగారాన్ని దిగుమతి చేసుకుంటుందని చెప్పొచ్చు. ఇంకా బంగారాన్ని అత్యధికంగా వినియోగించే దేశాల్లో చైనా తర్వాత రెండో స్థానంలో ఉంది ఇండియా. ప్రజల దగ్గర మాత్రమే కాకుండా.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర కూడా సుమారు 880 టన్నుల మేర పసిడి నిల్వలు ఉన్నాయి.

# పవన్ బాటలో విజయ్...



చెన్నై, డిసెంబర్ 30, : రాజకీయాలలో నాయకులందరూ హామీలు ఇస్తుంటారు. అందరి సమక్షంలో గొప్ప గొప్ప మాటలు చెబుతుంటారు. కానీ వీటి మీద నిలబడే వాళ్ళు చాలా అరుదుగా ఉంటారు. ఇక చిత్ర సీమ నుంచి రాజకీయాల్లోకి వచ్చిన వారు కూడా మొదట్లో గొప్ప గొప్ప మాటలు చెప్పారు. ఆ మాటలు మీద నిలబడిన వారు దాదాపు లేరని చెప్పుకోవాలి.తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి వచ్చిన వారు చాలామంది ఉన్నారు. అయితే ఆ రాజకీయాలలో స్థిరంగా నిలబడిన వారు కొంతమంది మాత్రమే. అంతటి మెగాస్టార్ చిరంజీవి కూడా రాజకీయాలకు వచ్చినప్పుడు మళ్ళీ సినిమాలు చేయనని చెప్పారు. ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసిన తర్వాత ఆయన మళ్లీ సినిమాలు చేయడం మొదలుపెట్టారు. జనసేన పార్టీ స్థాపించిన పవన్ కళ్యాణ్ కూడా అజ్ఞాతవాసి సినిమా తర్వాత సినిమాలు చేయబోనని స్పష్టం చేశారు. ఆ తర్వాత కొంతకాలానికి ఆయన తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. వకీల్ సాబ్, బ్రో, భీమ్లా నాయక్, హరిహర వీరమల్లు, ఓజి ఇలా ఐదు సినిమాలలో ఆయన నటించారు. చిరంజీవి కూడా ఖైదీ నెంబర్ 150, సైరా నరసింహారెడ్డి, గాడ్ ఫాదర్, ఆచార్య, బోలా శంకర్ వంటి సినిమాలలో నటించారు. ఇప్పుడు మన శంకర వరప్రసాద్ గారు పండక్కి వచ్చేస్తున్నారు.. అనే సినిమాలో నటిస్తున్నారు.తమిళ చిత్ర పరిశ్రమలో కూడా రాజకీయాల్లోకి వచ్చిన వారు.. వస్తున్న వారు కూడా చాలా మంది ఉన్నారు. ఇటీవల విజయ్ రాజకీయ పార్టీని ఏర్పాటు చేశారు.. అంతేకాదు తాను నటిస్తున్న జననాయగన్ సినిమా చివరిదని ప్రకటించారు. ఆయన చేసిన ఆ ప్రకటన అభిమానులను ఆవేదనకు గురిచేస్తుంది. కెరియర్ పీక్లో ఉండగానే ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల తమిళ్ చిత్ర పరిశ్రమలో చర్చ మొదలైంది. విజయ్ రాజకీయాల్లో ఉండాలని.. అదే సమయంలో సినిమాల్లో కూడా నటించాలని అభిమానులు కోరుతున్నారు. అయితే ప్రస్తుతం తమిళ్ రాజకీయ పరిస్థితులను చూస్తే విజయ్ కోరుకున్నట్టుగానే ఫలితాలు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఎందుకంటే తమిళ రాజకీయాలలో బలమైన ప్రతిపక్షం ఇప్పుడు లేదు. ఒకవేళ ఆ స్థానాన్ని విజయ్ ఆక్రమిస్తే అప్పుడు ఆయన సినిమాల్లో నటించే అవకాశం ఉండదు. ఒకవేళ అధికారాన్ని గనుక దక్కించుకుంటే అప్పుడు ఆ మాత్రం తీరిక కూడా ఆయనకు ఉండదు. ఒకవేళ ప్రతిపక్షానికి దూరమై.. మామూలు పార్టీగానే మిగిలిపోతే అప్పుడు.. సినిమాల్లోకి కచ్చితంగా రావాల్సి ఉంటుంది. అప్పుడు విజయ్ తన మాటను వెనక్కి తీసుకోవాల్సి ఉంటుంది. అది ఒక రకంగా ఆయన అభిమానులకు మంచి వార్త అయినప్పటికీ.. మిగతా వారికి మాత్రం కచ్చితంగా ఆయుధం అవుతుంది.

# చైనా, జపాన్ మధ్య యుద్ధ మేఘాలు

టోక్యో, డిసెంబర్ 30, (న్యూస్ పల్స్) రత్?పాకిస్తాన్ తరహాలో చైనా?జపాన్ మధ్య తరచూ ఉద్రిక్తతలు కొనసాగుతాయి. తైవాన్‌కు అమెరికా, జపాన్ అండగా ఉంటున్నాయి. ఇది చైనాకు నచ్చడం లేదు. తమ పొరుగు దేశం తమ చెప్పుచేతల్లో ఉండాలని చూనా భావిస్తోంది. కానీ, తైవాన్ చిన్న దేశమే అయినా చైనాను ఢీకొట్టేందుకు రెడీ అంటోంది. తాజాగా జపాన్ ప్రధాని చేసిన వ్యాఖ్యలు మరోమారు చైనా?తావాన్ మధ్య ఉద్రిక్తతలు పెంచాయి. జపాన్ ప్రధాని సనాయె తకాయిచి తైవాన్ భద్రతకు ముప్పు ఉంటే జపాన్ సైన్యం ప్రవేశిస్తుందని ప్రకటించారు. ఈ ప్రకటన ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ఉద్రిక్తతలను మరింత ఊపందుకునేలా చేసింది. జపాన్ స్వర్ణరేఖల ద్వీపాల సమీపంలో తన సైనిక బలగాలను బలోపేతం చేస్తోందని సమాచారం. అమెరికాతో డిఫెన్స్ ఒప్పందాల ఆధారంగా ఈ చర్యలు జరుగుతున్నాయి.చైనా పీఎల్‌ఏ ఈస్టర్న్ థియేటర్ కమాండ్ సీనియర్ కర్నల్ షి యీ నేతృత్వంలో 'జస్టిస్ మిషన్ 2025' అభ్యాసాలు తైవాన్ జలసరిరాల్లో ప్రారంభమవుతాయి. సముద్ర, ఆకాశ, భూమి దళాల సమన్వయంతో బ్లాకేడ్‌లు, ఆక్రమణ దాడులు, రాకెట్ లాంచ్‌లు పరీక్షిస్తారు. 100కి పైగా యుద్ధనౌకలు, 50 ఫైటర్ జెట్‌లు, డ్రోన్‌లు పాల్గొంటాయని అధికారికులు తెలిపారు. తైవాన్ విభజనవాదులకు ఈ కార్యక్రమాలు తీవ్ర హెచ్చరికగా పనిచేస్తాయని, జాతీయ భద్రతా లక్ష్యాలను సాధించడమే లక్ష్యమని బీజింగ్ స్పష్టం చేసింది. ఇప్పటికే వాయుసేనా బేసులు, నౌకాస్థానాల నుంచి దళాలు తరలించబడ్డాయి.తైవాన్‌కు 2 బిలియన్ డాలర్ల ఆయుధ ప్యాకేజీ అందిస్తామని అమెరికా ప్రకటించడంత చైనా కోపంతో స్పందించింది. లాక్‌హీడ్ మార్టిన్, రేథియాన్ వంటి 20 రక్షణ సంస్థలు, 10 మంది అధిక అధికారులపై వివేకధారణలు విధించారు. ఈ ఆంక్షలు అమెరికన్ కంపెనీల వ్యాపారాన్ని ప్రభావితం చేస్తాయని నిపుణులు అంచనా.ఈ సంఘటనలు యూఎన్‌వోలో చర్చనీయాంశమయ్యాయి. ఫిలిప్పీన్స్, ఆస్ట్రేలియా వంటి దేశాలు తమ సైనికులను అలర్ట్ చేశాయి. తైవాన్ అధికారులు తమ రక్షణ వ్యవస్థలను బలోపేతం చేస్తున్నారు. ఈ ఉద్రిక్తతలు ఆగ్నేయాసియా వాణిజ్య మార్గాలు, సెమీకండక్టర్ సరఫరాను ప్రభావితం చేయవచ్చని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు, స్టాక్ మార్కెట్లు కదలికలు చూపుతున్నాయి.

# మన్నార్ ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

నర్సాపురం పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ ఆది కేశవ ఎంబార్ మన్నార్ దేవాలయంలో ఉత్తర ద్వారం ద్వారా దర్శనాలు చేసుకునేందుకు తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకుని క్యూలైన్లో ఉన్నారు. దీనిలో భాగంగా నరసాపురంలో ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ అత్యంత పురాతనమైన వైష్ణవ దేవాలయమైన శ్రీదేవి , భూదేవి సమేత శ్రీ ఆదికేశవ స్వామి వార్లలను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. వైష్ణవ ఆలయాల్లో ప్రముఖ ప్రఖ్యాతిగాంచిన తమిళనాడులోని పెరంబూ దూర్ ఆలయాన్ని పోలిన ఈ ఆలయం ఈ ప్రాంతంలో ఉండడంతో తమిళనాడు తరహా లో ఈ ప్రాంతంలో వైష్ణవ పూజలు జరగడంతో అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

# ఎయిర్ పోర్టుకు అంతా రెడీ...

వరంగల్, డిసెంబర్ 30, దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వరంగల్ మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణ పనులు వేగవంతమయ్యాయి ఏఏఐ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి భూములను పరిశీలించారు. ప్రభుత్వం ఇప్పటికే 253 ఎకరాల ప్రైవేటు భూమిని సేకరించి, రూ. 295 కోట్ల పరిహారాన్ని రైతులకు అందజేసింది. దీంతో మొత్తం భూసేకరణ ప్రక్రియ పూర్తయ్యింది. జనవరి 2026లో ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ నిర్వహించే అవకాశం ఉంది. 2027 చివరి నాటికి విమాన సర్వీసులు ప్రారంభించడమే లక్ష్యంగా పనులు సాగుతున్నాయి. అయోధ్య, కొచ్చిన్ విమానాశ్రయాల తరహాలో దీనిని అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దనున్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి నగరాలకు విమాన సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నాయి. ఇందులో భాగంగా దశాబ్దాల కాలంగా నిరీక్షిస్తున్న వరంగల్ మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణ పనుల్లో ఒక కీలకమైన ఘట్టం శనివారం ఆవిష్కృతమైంది. భూసేకరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన ప్రభుత్వం.. సేకరించిన భూమిని అధికారికంగా భారత విమానయాన సంస్థకు అప్పగించింది.వరంగల్ జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన ఈ భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసింది. శనివారం భారత విమానయాన సంస్థ హైదరాబాద్ జనరల్ మేనేజర్ బి.వి. రావు నేతృత్వంలోని బృందం మామునూరు ప్రాంతాన్ని సందర్శించింది. గతంలో ఈ విమానాశ్రయం పరిధిలో ఉన్న 696.14 ఎకరాలకు తోడు.. తాజాగా సేకరించిన 253 ఎకరాల ప్రైవేటు భూమిని కలిపి మొత్తం సుమారు 950 ఎకరాల భూమిని విమానాశ్రయ అథారిటీకి అప్పగించారు. రైతుల నుంచి సేకరించిన భూములకు సంబంధించి ప్రభుత్వం ఎకరాకు సుమారు రూ. 1.20 కోట్ల చొప్పున మొత్తం రూ. 295 కోట్లను పరిహారంగా చెల్లించింది. ఆర్బిట్రేషన్ ప్రక్రియ ద్వారా రైతుల అభ్యంతరాలను పరిష్కరించి.. ఎటువంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా భూములను స్వాధీనం చేసుకుంది.రెవెన్యూ, రహదారుల శాఖ అధికారులతో కలిసి విమానయాన సంస్థ బృందం భూమి సరిహద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. త్వరలోనే ఈ భూమి బదలాయింపు పత్రాలను ప్రభుత్వం అధికారికంగా అందజేయనుంది. మామునూరు విమానాశ్రయాన్ని ఒక చిన్న విమానాశ్రయంగా కాకుండా.. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్య విమానాశ్రయాన్ని ఎంత వేగంగా నిర్మించారో.. అదే వేగంతో దీనిని పూర్తి చేయాలని సంకల్పించింది. కేరళలోని కొచ్చిన్ విమానాశ్రయం తరహాలో ఆధునిక వసతులు, పచ్చదనంతో దీనిని అలంకరించనున్నారు.ప్రస్తుతానికి ఉన్న చిన్న రన్‌వేను విస్తరించి.. ప్రారంభంలో 72 సీట్ల సామర్థ్యం ఉన్న చిన్న విమానాలను నడపనున్నారు. ప్రయాణికుల స్పందనను బట్టి పెద్ద విమానాలు దిగేలా రన్‌వేను మరింత అభివృద్ధి చేస్తారు.సాధారణంగా శంషాబాద్ విమానాశ్రయానికి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని ఒప్పందం ఉంది. కానీ.. ప్రభుత్వం ఈ నిబంధనల నుంచి మామునూరుకు మినహాయింపు తీసుకురావడంలో విజయం సాధించిందివరంగల్‌కు విమాన సౌకర్యం రావడం వల్ల ఉత్తర తెలంగాణ ఆర్థిక చిత్రం పూర్తిగా మారిపోనుంది. వరంగల్‌లో ఉన్న ఐటీ హబ్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ఇది కొత్త ఊపిరి పోయనుంది. పారిశ్రామికవేత్తలు, విదేశీ ప్రతినిధులు నేరుగా వరంగల్ చేరుకునే అవకాశం ఉండటంతో మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, వరంగల్ కోట, వేయి స్తంభాల గుడిని సందర్శించే పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. దీనివల్ల స్థానిక రవాణా, హోటల్ వ్యాపారాలు పుంజుకుంటాయి. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి లభిస్తుంది.నాలుగు దశాబ్దాల పాటు మూతపడి ఉన్న ఈ విమానాశ్రయాన్ని పునరుద్ధరించడానికి ఒక స్పష్టమైన కాలపరిమితిని ప్రభుత్వం నిర్ణయించుకుంది. 2026 జనవరి మాసంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంయుక్తంగా ఈ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించే అవకాశం ఉంది. 2027 చివరి నాటికి మొదటి విమానాన్ని గాల్లోకి ఎగురవేయడమే లక్ష్యంగా పనులు సాగుతున్నాయి. ఇప్పటికే దీనికి అవసరమైన అన్ని రకాల క్లియరెన్సులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇటీవల పర్యవేక్షించారు. భూసేకరణ ప్రక్రియ పూర్తి కావడంతో మామునూరు విమానాశ్రయ నిర్మాణంలో ఒక అతిపెద్ద అడ్డంకి తొలగిపోయింది. ఇది ఓరుగల్లు ప్రాంత అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలవబోతోంది.

# సింహాచలంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

విశాఖపట్నం ఉత్తరాంధ్ర భక్తుల ఆరాధ్య దైవం, ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహా చలంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ పవిత్ర దినాన్ని పుర స్కరించుకుని శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారు భక్తులకు అత్యంత విశేషమైన ఉత్తర ద్వార దర్శనం అనుగ్రహిస్తున్నారు. ఉద యం నుంచే సింహగిరి పరిసరాలు భక్తుల గోవింద నామస్మరణలతో మార్మోగుతున్నాయి, ఆలయంలో భక్తిభావం వెల్లివిరుస్తోంది.వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ ఉత్తర ద్వారాన్ని ప్రత్యేకంగా తెరిచారు. సంవత్సరంలో ఒక్కరోజు మాత్రమే లభించే ఈ ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామిని సేవించుకుంటే మోక్షప్రాప్తి కలుగుతుందనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ నమ్మకంతో తెల్లవారుజాము నుంచే భక్తులు వేలాదిగా తరలివచ్చారు. చలిని సైతం లెక్కచేయకుండా దీర్ఘ శ్రేణులలో క్యూలలో నిలబడి స్వామివారిని దర్శించుకుంటు న్నారు.పలువురు ప్రజాప్రతినిధు లు,అధికారులు కూడా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ స్థానాచా ర్యులు మాట్లాడుతూ ఈ పర్వదిన విశిష్టతను వివరించారు.

"వైకుంఠ లోకంలో 33 కోట్ల దేవతలు స్వామివారిని సేవించి ఎలా అనుగ్రహం పొందారో, అదే విధంగా భూలోకంలోని వైష్ణవ క్షేత్రాలన్నింటిలోనూ ఈరోజు స్వామివారు ఉత్తర అభిముఖుడై దర్శనమివ్వడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. భక్తులందరూ ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వామి అనుగ్రహాన్ని పొందాలి.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు, పోలీసులు విస్తృత ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ల నిర్వహణ పటిష్టంగా చేపట్టారు.తాగునీరు, ప్రాథమిక వైద్య సేవలను అందుబాటులో ఉంచారు.పోలీసుల పర్యవేక్షణలో భద్రతా చర్యలు చేపట్టారు.

# దానం ధైర్యం ఏమిటీ...



హైదరాబాద్, డిసెంబర్ 30, తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల అంశం ఇప్పుడు క్లైమాక్స్ దశకు చేరుకుంది. ముఖ్యంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారం ఒక పొలిటికల్ థ్రిల్లర్‌ను తలపిస్తోంది. సాంకేతిక అంశాల సాకుతో కొందరు ఎమ్మెల్యేలు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నా, దానం నాగేందర్ విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ఆయన తీసుకున్న నిర్ణయం, ఇప్పుడు ఆయన చేస్తున్న వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇటీవల ఐదుగురు ఎమ్మెల్యేల విషయంలో ఇచ్చిన రూలింగ్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. వారు పార్టీ మారలేదని స్పీకర్ తేల్చిచెప్పినప్పటికీ, మిగిలిన ఐదుగురు ఎమ్మెల్యేల పరిస్థితి ఏంటన్నది ఉత్కంఠ రేపుతోంది. ఇందులో అందరి దృష్టి దానం నాగేందర్‌పైనే ఉంది. ఎందుకంటే ఆయన కేవలం పార్టీ కండువా కప్పుకోవడమే కాదు, ఏకంగా కాంగ్రెస్ తరపున ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఇది రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత వేటుకు తిరుగులేని సాక్ష్యం.బిఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేశారు. ఒక పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా ఉండి, మరో పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేయడం అనేది ఫిరాయింపుల నిరోధక చట్టం కింద నేరుగా అనర్హతకు దారితీస్తుంది. స్పీకర్ నుంచి నోటీసులు అందినప్పటికీ దానం ఇప్పటివరకు వివరణ ఇవ్వకపోవడం గమనార్హంఅయితే, తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచాయి. "నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను.. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్–ఎంఐఎం కలిసి 300 డివిజన్లలో గెలుస్తాయి" అని ఆయన ప్రకటించడం ద్వారా తన రాజకీయ గమ్యంపై స్పష్టత ఇచ్చేశారు. అంటే స్పీకర్ తనపై నిర్ణయం తీసుకునే వరకు వేచి చూడకుండా, తానే ఒక అడుగు ముందుకేయాలని దానం భావిస్తున్నట్లు కనిపిస్తోంది.దానం నాగేందర్ ఇప్పుడు రాజీనామా అస్త్రాన్ని ప్రయోగించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. స్పీకర్ అనర్హత వేటు వేస్తే, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. అలా కాకుండా, ముందే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే.. ప్రజల్లోకి నైతికతతో వెళ్ళినట్లు ఉంటుంది. ఉప ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేసేందుకు అర్హత లభిస్తుంది. కోర్టు కేసులు, అనర్హత వేటు ముప్పు నుంచి శాశ్వతంగా బయటపడవచ్చు.దానం నాగేందర్ కేవలం ఖైరతాబాద్‌కే పరిమితం కాకుండా, గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా తన పట్టు నిలుపుకోవాలని చూస్తున్నారు. 300 డివిజన్లలో ప్రచారం చేస్తానని ప్రకటించడం ద్వారా, తాను కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఎదగాలని కోరుకుంటున్నట్లు అర్థమవుతోంది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడం ద్వారా తన ప్రాధాన్యతను నిరూపించుకోవాలని ఆయన ప్లాన్. ఒకవేళ దానం నాగేందర్ రాజీనామా చేసి ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తే, అది తెలంగాణ రాజకీయాల్లో ఒక టర్నింగ్ పాయింట్ అవుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని నిరూపించుకోవడానికి ఇది ఒక పరీక్ష.దానం నాగేందర్ వ్యవహారం ఇప్పుడు కేవలం ఒక ఎమ్మెల్యే అనర్హతకు సంబంధించిన అంశం కాదు. ఇది తెలంగాణలో రాబోయే రాజకీయ సమీకరణాలకు దిక్సూచి. స్పీకర్ నిర్ణయం కంటే ముందే ఆయన రాజీనామా చేసి ఎన్నికల బరిలోకి దిగితే, అది రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనమే అవుతుంది. దానం తీసుకునే ఈ బోల్డ్ స్టెప్ సక్సెస్ అయితే, మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కూడా అది ఒక మార్గదర్శకంగా మారే అవకాశం ఉంది.

# నిధుల వరద.. తర్వాత ఎన్నికలు...

హైదరాబాద్, డిసెంబర్ 30, తెలంగాణలో రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కనుంది. ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించిన అధికార కాంగ్రెస్ పార్టీ.. అదే ఉత్సాహంతో రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలఎన్నికలకు సమరశంఖం పూరించేందుకు సిద్ధమవుతోంది.

విద్యార్థుల వార్షిక పరీక్షల సీజన్ ప్రారంభం కాకముందే.. అంటే ఫిబ్రవరి రెండో వారం నాటికి ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలగా ఉన్నట్లు తెలిసింది. ఇందుకోసం జనవరి మూడో వారం నాటికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం ఇప్పటికే సంకేతాలు పంపింది.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లకు ఈ ఏడాది జనవరిలోనే గడువు ముగియడంతో ప్రస్తుతం ఇవి ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. మరోవైపు.. హైదరాబాద్ , ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్ల గడువు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ముగియనుంది. ఈ నేపథ్యంలో గడువు ముగిసిన, ముగియనున్న అన్ని సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే.. హైదరాబాద్ నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన సర్కార్.. తాజాగా ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో జీహెచ్ఎంసీతో కలిపి మొత్తం 8 కార్పొరేషన్లు, 125 మున్సిపాలిటీలు ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాయి. గడువు ఏప్రిల్ వరకు ఉన్న ఖమ్మం, వరంగల్ వంటి కొన్ని చోట్ల మాత్రం ప్రస్తుతానికి మినహాయింపు ఉండవచ్చుఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా రూపకల్పనపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించింది. జనవరి రెండో వారం నాటికి తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేసేలా కార్యాచరణ రూపొందించారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డుల విభజన, రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ కూడా వేగవంతం కానుంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని నిరూపించుకోవడంతో పాటు, రాబోయే సాధారణ ఎన్నికలకు ముందే పట్టణ ఓటర్ల మొగ్గు ఎటువైపు ఉందో తెలుసుకోవడానికి ఈ ఎన్నికలను అధికార పార్టీ ఒక 'సెమీఫైనల్'గా భావిస్తోంది.

మరోవైపు.. ఎన్నికలకు ముందే ఓటర్లను ఆకట్టుకునేలా రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధుల వర్షం కురిపిస్తోంది. పట్టణాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అక్టోబరులోనే రూ. 2,780 కోట్లు విడుదల చేసింది. జీహెచ్ఎంసీ మినహా మిగిలిన అన్ని పట్టణ సంస్థల్లో సుమారు 2,432 అభివృద్ధి పనులు ఈ నిధులతో జరగనున్నాయి. కొత్త మున్సిపాలిటీలకు రూ. 15 కోట్లు, కొత్త కార్పొరేషన్లకు రూ. 30 కోట్ల చొప్పున అదనపు నిధులు కేటాయించి జనవరి చివరి నాటికి ఈ పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. ఇలా ఒకవైపు అభివృద్ధి పనులు, మరోవైపు ఎన్నికల వ్యూహాలతో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పోరుకు సర్వం సిద్ధం చేస్తోంది.

# ఆచంటలో ఆధ్యాత్మిక వాతావరణం

ఆచంట ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ఆచంట మండలం వల్లూరు గ్రామంలోని శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలాంజనేయ స్వామి వారి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారికి విశేష అలంకరణ చేసి మహా దీపారాధన చేశారు.భక్తుల కోసం ప్రసాద వితరణ ఏర్పాటు చేయగా, భజనలు మరియు కీర్తనలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి..

# స్త్రీ నిధి పేరుతో యాప్

హైదరాబాద్, డిసెంబర్ 30, తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు మరింత వేగంగా, సులభతరంగా సేవలు అందించేందుకు టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించుకుంటోంది. ప్రజలు తమ మొబైల్ నుంచే అన్నీ సేవలు పొందేలా డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తుంది. ఇటీవల మీ సేవకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మీ సేవ యాప్‌ను తీసుకురాగా.. దీని ద్వారానే ప్రజలు ఇన్ కమ్, కులం, రెసిడెన్షియల్ సర్టిఫికేట్ లాంటివి పొందవచ్చు. ఇక రేషన్ కార్డు వివరాలు, డీలర్ వద్ద ఎంత స్టాక్ ఉందనేది తెలుసుకునేందుకు ఇటీవల టీ రేషన్ యాప్ ప్రారంభించింది. అలాగే రైతుల కోసం కొద్దిరోజుల క్రితం యూరియా బుక్ చేసుకునేందుకు యాప్ లాంచ్ చేయగా.. తాజాగా మహిళలకు ఉపయోగపడేలా కొత్త యాప్ తెచ్చింది.

మహిళా పొదుపు సంఘాలకు ఆర్థికంగా తొడ్పాటు అందించేందుకు ప్రభుత్వం స్త్రీ నిధి పేరుతో రుణాలు మంజూరు చేస్తోన్న విషయం తెలిసిదే. ఈ రుణాలను సులువుగా పొందేలా మన స్త్రీనిధి పేరుతో యాప్ తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా ఇంటి నుంచే మహిళలు లోన్ కోసం అప్లై చేసుకోవచ్చు. ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదు. ఇప్పటికే రుణం తీసుకున్నవారే కాకుండా కొత్తగా లోన్ తీసుకోవాలనుకునేవారు ఈ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే మహిళలు తాము నెలనెలా చెల్లించే వాయిదాల సొమ్మును ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. కొంతమంది తమ సభ్యులకు తెలియకుండా నిధులను పక్కదారి పట్టిస్తున్నారు. ఇప్పుడు ప్రతీ మహిళ తాము చెల్లించిన డబ్బులు అకౌంట్లో పడ్డాయా లేదా అనేది చెక్ చేసుకోవచ్చు. ఒకవేళ డబ్బులు జమ కాకపోతే అధికారులను వెంటనే సంప్రదించవచ్చు. అలాగే గతంలో చెల్లించిన సొమ్మును బట్టి ఎంత రుణం వస్తుంది.. ?రుణం పొందిన తర్వాత స్టేటస్ ఏంటి..? ఎవరి దగ్గర పెండింగ్ ఉంది..? అనే అన్నీ వివరాలను స్త్రీ నిధి యాప్ ద్వారా తెలుసుకునే అవకాశముంది.

డౌన్‌లోడ్ ఎలా చేసుకోవాలంటే..?

-గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి మన స్త్రీనిధి అని సెర్చ్ చేయండి

-మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోండి

-ఫోన్ నెంబర్ టైప్ చేసి రిజిస్టర్ అవ్వండి

-మీ సంఘం వివరాలు, లోన్ల వివరాలు చెక్ చేసుకోండి

# ఇక టోల్ ఫ్రీ ప్రయాణం

నల్గొండ, డిసెంబర్ 30, తెలుగు రాష్ట్రాల మధ్య అత్యంత రద్దీగా ఉండే హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై సంక్రాంతి ప్రయాణాలను సులభతరం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకోబోతోంది. పండుగ రోజుల్లో టోల్‌గేట్ల వద్ద వాహనాలు గంటల తరబడి నిలిచిపోకుండా ఉండేందుకు.. ఆ మూడు నాలుగు రోజుల పాటు టోల్ వసూళ్లను పూర్తిగా నిలిపివేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు, కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నిర్ణయించారు. దీనిపై చర్చించేందుకు మంగళవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశం జరగనుంది.ప్రతి ఏటా సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు.. భాగ్యనగరం నుండి ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లే ప్రయాణికులకు టోల్ కష్టాలు తప్పవు. ముఖ్యంగా పంతంగి, కొర్లపహాడ్ చిల్లకల్లు వంటి టోల్ ప్లాజాల వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరుతుంటాయి. ఫాస్టాగ్ సౌకర్యం ఉన్నప్పటికీ.. వాహనాల సంఖ్య లక్షల్లో ఉండటంతో ఒక్కో టోల్ ప్లాజా దాటడానికి గంటల సమయం పడుతోంది. పండుగకు వెళ్లే ఉత్సాహంలో ఉన్న సామాన్యులకు ఈ ట్రాఫిక్ జామ్‌లు నరకాన్ని చూపిస్తున్నాయి. చంటిపిల్లలు, వృద్ధులతో ప్రయాణించే వారు ఈ రద్దీలో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృశ్యాలు ఏటా కనిపిస్తూనే ఉన్నాయి.ప్రస్తుతం ఈ జాతీయ రహదారిపై పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. వివిధ చోట్ల ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, వంతెనలు, సర్వీసు రోడ్ల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. నిర్మాణ పనుల కారణంగా రహదారిపై ఇప్పటికే అనేక చోట్ల మళ్లింపులు ఉన్నాయి. సాధారణ రోజుల్లోనే వాహనాలు నెమ్మదిగా సాగుతుండగా.. ఇక పండుగ రద్దీ తోడైతే ట్రాఫిక్ సమస్య మరింత జటిలమయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. టోల్ వసూళ్ల కోసం వాహనాలను ఆపితే.. ఆ రద్దీ వెనక్కి కిలోమీటర్ల మేర విస్తరించి హైవే అంతా స్తంభించిపోయే ప్రమాదం ఉంది.క్లిష్ట పరిస్థితిని గమనించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. ప్రజలకు ఊరటనిచ్చేలా టోల్ మినహాయింపు అంశాన్ని తెరపైకి తెచ్చారు. టోల్ గేట్ల నిర్వహణను తాత్కాలికంగా నిలిపివేస్తే వాహనాలు ఆగకుండా సాఫీగా సాగిపోతాయని తద్వారా ఇంధనం ఆదా అవ్వడమే కాకుండా ప్రయాణ సమయం కూడా గణనీయంగా తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లా కలెక్టర్లు, పోలీస్, ఆర్‌అండ్‌బీ అధికారులతో నిర్వహించే సమావేశంలో ఈ ప్రతిపాదనపై స్పష్టత రానుంది. కేంద్ర ప్రభుత్వం గనుక దీనికి సానుకూలంగా స్పందిస్తే.. ఈ ఏడాది సంక్రాంతి ప్రయాణం సామాన్యులకు ఎంతో హాయిగా మారనుంది

# గులాబీకి కలిసి రాని కాలం

హైదరాబాద్, డిసెంబర్ 30, తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్, బీఆర్ఎస్ పేర్లు చెబితే పార్టీ క్యాడర్‌లో ఒక జోష్, ఉత్సాహం కనిపిస్తుంది. తెలంగాణ అభిమానుల్లో ఒక ఆవేశం తొణికిసలాడుతుంది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాడిన తర్వాత రెండుసార్లు ముఖ్యమంత్రి అయిన కేసీఆర్.. తిరుగులేని నాయకుడిగా గురి?తంపు తెచ్చుకున్నారు. అయితే 2023 ఎన్నికలనాటికి కేసీఆర్, అతని కుటుంబం అనుసరించిన విధానాలతో ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది. దీంతో మూడోసారి గెలవాలన్న కేసీఆర్ ఆకాంక్ష నెలరవేరలేదు. దశాబ్దకాలం తిరుగులేని నేతగా ఉన్న కేసీఆర్ గ్రాఫ్ 2023 డిసెంబర్ తర్వాత నుంచి పడిపోతూ వస్తోంది. 2025లో అయితే ఇటు పార్టీ, అటు కుటుంబం, మరోవైపు అనారోగ్య సమస్యలు కేసీఆర్‌ను చుట్టుముట్టాయి. దీంతో దాదాపు ఏడాదికాలం ఆయన ప్రజలో?లకి రాలేదు. ప్రతిపక్ష నేతగా ఆశించిన ప్రభావం చూపలేదు. పార్టీలో కలహాలు, ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు, సొంత పార్టీపైనే కూతురు ఆరోపణలు.. కేసీఆర్‌పై మరింత ఒత్తిడి పెంచాయి2025 కేసీఆర్‌కు పరీక్షల సంవత్సరంగా మారింది. పార్టీ టికెట్‌పై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. వీరిని అనర్హులుగా ప్రకటించాలని కేసీఆర్ పట్టుదలగా పోరాడుతున్నారు. సుప్రీం కోర్టు వరకు కూడా వెళ్లారు. అయితే కేసుల్లో వేగం లేదని రాజకీయ వర్గాల్లో చర్చ. ఇక కేసీఆర్ కూతురు, ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్‌పై తిరుగుబాటు చేశారు. సొంత నేతలపైనే ఆరోపణలు చేశారు. దీంతో చివరకు కూతురును కూడా పార్టీ నుంచి సస్పెండ్ చేయాల్సిన పరిస్థితి కేసీఆర్‌కు వచ్చింది. అయితే కవిత పార్టీని వదిలి, తండ్రి పాలనపై దర్యాప్తు చేస్తానని షాక్ ఇచ్చారు. ఆమె లక్ష్యం వేరైనా, దెబ్బ తగిలేది కేసీఆర్‌కేబీఆర్ఎస్ కార్యకర్తల్లో కేసీఆర్ ఆరోగ్యం గురించి ఆందోళనా గుసగుసలు ఎక్కువ. ఏడాదంతా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే పరిమితం కావడం అనుమానాలకు తావిచ్చింది. అవసర సమయంలో వైద్య పరీక్షలకు వస్తున్నారు. అక్కడి నుంచే పార్టీ ఆదేశాలు జారుతున్నాయి. కేటీఆర్‌కు బాధ్యతలు అప్పగించినా, మేడిగడ్డ బ్యారేజ్, కాళేశ్వరం ప్రాజెక్టుల్లో విచారణలు, ఫార్ములా-ఈ రేస్ ఆరోపణలు కుటుంబాన్ని చుట్టుముట్టాయి. ఈ ఒత్తిడులు ఆయన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని పార్టీలో అభిప్రాయం. 2025-26 బడ్జెట్ సమావేశాల్లో కేసీఆర్ తొలిరోజు మాత్రమే కనిపించారు. కొద్ది నిమిషాల పాటే. తర్వాత అసెంబ్లీలో ముఖం చూపలేదు. తాజాగా శీతాకాల సమావేశాల తొలిరోజు మళ్లీ హాజరయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి వచ్చి నమస్కారం చేసిన ఆ సన్నివేశం సోషల్ మీడియాలో వైరల్ అయింది. కేవలం ఐదు నిమిషాలే అసెంబ్లీ హాల్‌లో ఉండి వెళ్లిపోయారు. హాజరు పడేందుకే కేసీఆర్ అసెంబ్లీకి వస్తున్నట్లు కనిపిస్తోంది.కేసీఆర్ పార్టీకే కాదు ప్రజలకూ దూరంగా ఉంటున్నారు. జల వివాదాల మధ్య నల్లగొండలో ఈ ఏడాది ఫిబ్రవరిలో ఓ భారీ పబ్లిక్ మీటింగ్ నిర్వహించారు. ఆ తర్వాత ప్రజల ముందు కనిపించలేదు. రెండేళ్ల తర్వాత ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో తన స్టైల్‌లో విమర్శలు గుప్పించారు. కానీ తర్వాత మళ్లీ సైలెంట్ అయ్యారు. దీంతో ప్రజల్లోనూ, పార్టీలోనూ కేసీఆర్ గ్రాఫ్ పడిపోతోంది.

2025 సంవత్సరం బీఆర్ఎస్ రెండు కీలక ఎన్నికలు ఎదుర్కొంది.

జూబ్లీహిల్స్ బై-పోల్‌లో మాగుంట గోపీనాథ్ మరణంతో వచ్చిన ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ నిలబెట్టుకోలేదు. ఇక పంచాయతీ ఎన్నికల్లో మాత్రం మెరుగైన ప్రదర్శన కనబర్చింది. మొత్తంగా 2025 కేసీఆర్‌కు పరాజయాలే ఎక్కువగా ఎదురయ్యాయి.

# పక్కా ప్రణాళిక ప్రకారం వైకుంఠ ఏకాదశి దర్శనాలు

## టైమ్ స్లాట్ ప్రకారం మాత్రమే దర్శనానికి రావాలి

## అనిల్ కుమార్ సింఘాల్, టీటీడీ ఈవో

తిరుమల వైకుంఠ ఏకాదశి దర్శనాలు పక్కా ప్రణాళిక ప్రకారం సాగుతున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 60 వేల మంది భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించాం . భక్తులకు ఇబ్బంది కలగకుండా కేవలం 2-3 కంపార్ట్మెంట్లలో మాత్రమే వేచి ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అన్నారు. రాత్రి 12:05 గంటలకు అర్చకులు, జీయర్ స్వాముల సమక్షంలో సంప్రదాయబద్ధంగా వైకుంఠ ద్వారాలు తెరిచారు. నిత్య కైంకర్యాలు ఆగమోక్తంగా పూర్తి చేసి, వేకువజాము 1:25 వైకుంఠ ద్వార దర్శనం ప్రారంభించాం. మూడు గంటల సమయం మాత్రమే నేరుగా వచ్చిన వీవీఐపీలకు దర్శన టికెట్లు కేటాయించామని అన్నారు. రాబోయే మూడు రోజుల కోసం ఆన్లైన్ లక్కీ డిప్ ద్వారా సుమారు 1.89 లక్షల టోకెన్లు జారీ చేయబడ్డాయి. ఉదయం 4:30 గంటల నుండి టోకెన్లు ఉన్న భక్తులకు వారి కేటాయించిన స్లాట్ల ప్రకారం సర్వ దర్శనం ప్రారంభించాం. టోకెన్లు లేని భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు సోషల్ మీడియా, రేడియో మరియు అనౌన్స్మెంట్ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాం. టోకెన్స్ లేని భక్తులు 2 తేదీ నుంచి 8 వ తేదీ వరకు తిరుమలకు వచ్చి శ్రీవారి దర్శించుకోవాలి. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా దర్శనానికి పట్టే సమయం, రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు అప్డేట్స్ ఇస్తున్నాం. సుమారు 3,500 మంది పోలీస్ మరియు విజిలెన్స్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసామని అన్నారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నప్రసాదం, ఇతర మౌలిక సదుపాయాల పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భక్తులు తమకు కేటాయించిన టైమ్ స్లాట్ ప్రకారం మాత్రమే దర్శనానికి రావాలని సూచించారు.

# అవినీతిలో కూరుకుపోయిన ఎమ్మెల్యే రాజా సింగ్



గోషామహల్ సమాజంలో ప్రశ్నించే గొంతు తయారైనప్పుడు బలమైన సమాజం నిర్మితమవుతుందని, ఆ దిశగానే గోషామహల్ నియోజకవర్గంలోనీ, సమస్యల పరిష్కారానికి, బస్తీ నిద్ర, చక్కటి వేదికగా నిలుస్తుందని, గడ్డం గంగాధర్ యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు, ఉస్మాన్ షాహి లోని, శ్రీ జంగల్ విఠోబా దేవాలయంలో, విఠలేశ్వర రుక్మాబాయిలకు, ప్రత్యేక పూజలు నిర్వహించి, గోషామాల్ లో బస్తీ, నిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు,, , అక్కడే ఏర్పాటుచేసిన బస్తీ నిద్ర కుటిర కేంద్రాన్ని, గడ్డం శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ,,, ఈ బస్తీ, నిద్ర కార్యక్రమం ద్వారా, బస్తీలలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన మౌలిక వసతులు, నిరుపేద విద్యార్థులకు అందించాల్సిన క్రియేటివ్ ఎడ్యుకేషన్, ప్రజా ఆరోగ్యం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగం భద్రతగా, రాజకీయ నవీకరణ, తదితర అంశాల పైన, వివరాలను అడిగి తెలుసుకుని, పరిష్కారం కోసం, , తమ వాలంటరీలను ఆయా బస్తీలోకివెళ్లి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కారం కోసం, అక్కడే ఏర్పాటు చేసిన కుటీర కేంద్రంలో, వివరాలు సేకరించి, పరిష్కారానికి, కృషి చేస్తామని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమం ఏడాది పడిన కొనసాగుతుందని,,, త్వరలో గడ్డం పొలిటికల్ అకాడమీ ని ఏర్పాటు చేయనున్నామని, ఈ అకాడమీ ద్వారా, యువతకు విలువలు, సిద్ధాంతాలు, నీతివంతమైన రాజకీయం, తదితర అంశాల పైన వారిని, తీర్చిదిద్దామన్నారు, ముఖ్యంగా, గోషామాయిల్ నియోజవర్గం ఎమ్మెల్యే, రాజాసింగ్, బేగంబజార్ కార్పొరేటర్, జి శంకర్ యాదవ్, అవినీతిలో కూరుకుపోయారని, వేల కోట్లలో ఆస్తులు సంపాదించారని, త్వరలో వీరి భరతం పట్టేందుకు తాము కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు, ఇలాంటి రాజకీయ నాయకులను , గద్ద దింపడమే, తమ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం అన్నారు, గో షా మహల్ నియోజకవర్గ ప్రజలు, తమ సమస్యలను, ఈ బస్తీ నిద్ర కార్యక్రమం దృష్టికి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు,,

# నిమ్స్ ఉద్యోగుల నిరీక్షణకు తెర




హైదరాబాద్, డిసెంబర్ 30, నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఉద్యోగుల దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. వీరు కోరుతున్న విధంగా ఆర్జిత సెలవుల నగదు మార్పిడి సౌకర్యాన్ని కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో నం. 230 జారీ చేసింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రత్యేక చొరవతో ఈ సమస్య పరిష్కారమైంది. ఎయిమ్స్ పే స్కేల్స్ పొందుతున్న రెగ్యులర్ సిబ్బందికి ఇకపై రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమ సెలవులను సరెండర్ చేసి నగదు పొందే వీలుంటుంది.హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఆసుపత్రిలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. దశాబ్దాలుగా పరిష్కారం కాకుండా మిగిలిపోయిన 'ఆర్జిత సెలవుల నగదు మార్పిడి' సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచడంతో.. ప్రభుత్వం దీనికి సంబంధించి కీలకమైన ఉత్తర్వులను (జీవో నంబర్ 230) విడుదల చేసింది.నిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎయిమ్స్ తరహాలో శాలరీలు అమలులో ఉన్నాయి. అయితే.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉండే 'సెలవుల నగదు మార్పిడి' సదుపాయం వీరికి గతంలో వర్తించేది కాదు. దీనివల్ల ఉద్యోగులు తమ విధి నిర్వహణలో భాగంగా వాడుకోకుండా మిగిలిపోయిన సెలవులను నగదుగా మార్చుకునే అవకాశం ఉండేది కాదు. ఈ సమస్యను పరిష్కరించాలని నిమ్స్ ఉద్యోగ సంఘాలు.. ముఖ్యంగా నర్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు చాలా కాలంగా పోరాడుతున్నారు. ఇటీవల వారు మంత్రిని కలిసి విన్నవించగా.. ఆయన సానుకూలంగా స్పందించి అధికారులను సమన్వయం చేశారు.ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఆదేశాల ప్రకారం.. తెలంగాణ సెలవు నిబంధనలు-1933 ఇకపై నిమ్స్ ఉద్యోగులకు కూడా వర్తిస్తాయి. దీనివల్ల.. ఉద్యోగులు తమ ఖాతాలో ఉన్న ఆర్జిత సెలవులను ప్రభుత్వానికి అప్పగించి (సరెండర్ చేసి), దానికి సమానమైన నగదును పొందే వీలుంటుంది. ఇది అత్యవసర సమయాల్లో లేదా పదవీ విరమణ సమయంలో వారికి పెద్ద ఆర్థిక ఆసరాగా మారుతుంది. రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా నిమ్స్ సిబ్బందికి కూడా ఈ హక్కు లభించడం వల్ల వారిలో వివక్ష తొలగిపోతుంది. పగలు, రాత్రి తేడా లేకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు సేవలు అందించే నర్సులు.. పారామెడికల్, ఇతర సాంకేతిక సిబ్బందిలో ఈ నిర్ణయం నూతనోత్సాహాన్ని నింపుతుంది.ఆరోగ్య శాఖలో పనిచేసే సిబ్బంది సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించడం వల్ల ఆసుపత్రుల పనితీరు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. నిమ్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలో పనిచేసే వారికి ఇలాంటి రాయితీలు ఇవ్వడం వల్ల వారు మరింత నిబద్ధతతో పనిచేస్తారని ఆరోగ్య శాఖ అధికారులు భావిస్తున్నారు. హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు ఈ జీవోను జారీ చేస్తూ.. నిబంధనల అమలులో పారదర్శకత ఉండాలని సూచించారు.ఈ నిర్ణయం పట్ల నిమ్స్ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. తమ దీర్ఘకాలిక సమస్యను అర్థం చేసుకుని.. తక్షణమే జీవో వచ్చేలా కృషి చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహాకు ఉద్యోగ సంఘాలు కృతజ్ఞతలు తెలుపుతున్నాయి. వేలాది మంది కుటుంబాలకు ఈ నిర్ణయం ద్వారా మేలు జరగనుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ సానుకూల అడుగు ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారానికి కూడా దారి చూపుతుందని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

## బాలికల గురుకులంలో విద్యార్థినిని విచక్షణారహితంగా కొట్టిన వార్డెన్

భూపాలపల్లిలోని ఎస్సీ బాలికల గురుకులంలో విద్యార్థినిని వార్డెన్ భవానీ తన రూంకి పిలిపించుకుని కర్రతో ఇష్టమొచ్చినట్లు కొట్టింది. ప్రతి రోజు ఇలాగే తమను ఏదో సాకు చూపించి కొడుతుందని విద్యార్థుల ఆవేదన. విద్యార్థులను విచక్షణారహితంగా కొడుతున్న వార్డెన్ పై చర్యలు తీసుకోవాలంటూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించి వార్డెన్ను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్.

# రోడ్డు ప్రమాదంలో యువతి మృతి



సంగారెడ్డి పటాన్ చెరు జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని యువతి నిఖిత( 27) మృతి చెందింది. పటాన్ చెరు ఎస్బిఐ బ్యాంక్ వద్ద ఘటన జరిగింది. మృతురాలు ఉద్యోగం నిమిత్తం పటాన్ చెరు మండలం నందిగామ నుండి అమీర్పేట్ కు స్కూటీ పై వెళ్లే సమయంలో ఘటన చోటు చేసుకుంది. నిఖిత అమీర్పేటలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తుంది.

# బార్ కౌన్సిల్ చైర్మన్గా రాపోలు భాస్కర్కు మద్దతు

## కౌన్సిల్ మెంబర్గా కృష్ణమోని స్వాతి విజయం సాధించాలని పిలుపు

## 2026 బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మహిళా కోటాలో కృష్ణమోని స్వాతిని అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్ధన

హైదరాబాద్ ప్రతిష్ఠాత్మకమైన తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలు ? 2026 నేపథ్యంలో, మహిళా కోటాలో బార్ కౌన్సిల్ మెంబర్గా కృష్ణమోని స్వాతి పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ తనను బార్ కౌన్సిల్ మెంబర్గా అఖండ మెజారిటీతో గెలిపిస్తే, ప్రస్తుత చైర్మన్ రేస్లో ఉన్న రాపోలు భాస్కర్ కి సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సుమారు 36,000 మంది న్యాయవాదులకు ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్ఠాత్మకమైనవిగా నిలుస్తున్నాయని తెలిపారు. మొత్తం 25 మంది సభ్యులతో కూడిన బార్ కౌన్సిల్



వ్యవస్థ ఫిబ్రవరి 2026లో రూపుదిద్దుకోనుందని పేర్కొన్నారు.మహిళా న్యాయవాదులకు 30 శాతం రిజర్వేషన్ కల్పించిన సుప్రీం ధర్మాసనంకు మరియు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ నిర్ణయం మహిళా న్యాయవాదుల అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు.రాష్ట్రంలో ఉన్న 88 బార్ అసోసియేషన్లలో మహిళా న్యాయవాదుల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రతి బార్ అసోసియేషన్కు 2 బెంచీలు, 1 ఏసీ, 20 కుర్చీలు వంటి మౌలిక సదుపాయాలను బార్ కౌన్సిల్ ఫండ్ నుంచి సమకూరుస్తామని హామీ ఇచ్చారు.బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, పేదల ప్లీడర్గా పేరుగాంచిన రాపోలు భాస్కర్ ని చైర్మన్గా ఎన్నుకోవడం ద్వారా న్యాయవాదులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా, బీపీ, షుగర్ వంటి ఆరోగ్య సమస్యలు ఉన్న న్యాయవాదుల కోసం మిల్లెట్లతో కూడిన భోజనం అందించేలా బార్ కౌన్సిల్లో ఒక తీర్మానం (రిజల్యూషన్) ఆమోదింపజేస్తామని కృష్ణమోని స్వాతి వెల్లడించారు. గత ఆరు సంవత్సరాల బార్ కౌన్సిల్ పాలనలో నష్టపోయిన అభ్యర్థులందరికీ న్యాయం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని సుమారు 35,000 మంది న్యాయవాదులు తనను మహిళా బార్ కౌన్సిల్ అభ్యర్థిగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు

# గోవింద నామస్మరణతో మారుమోగిన శేరిలింగంపల్లి లోని ఆలయాలు..

రంగారెడ్డి వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు..ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వహించే అత్యంత పవిత్రమైన 'ఉత్తర ద్వార దర్శనం' కోసం భక్తులు వేకువజామున 4 గంటల నుంచే క్యూ లైన్లలో నిలబడ్డారు..చందానగర్, మియాపూర్,కొండాపూర్, గచ్చిబౌలి మరియు శేరిలింగంపల్లి పరిధిలోని ప్రధాన ఆలయాలలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. ఆలయ ప్రాంగణాలన్నీ "గోవిందా.. గోవిందా.." అనే నామస్మరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.భక్తులకు ఎండ తగలకుండా చలువ పందిళ్లు,మంచినీరు మరియు ప్రసాద వితరణ కోసం ఆలయ కమిటీలు పటిష్టమైన ఏర్పాట్లు చేశాయి.రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు గట్టి భద్రతను పర్యవేక్షించారు.

# వైభవానికి 'గ్రహణం'.. పాలకుల 'నిర్లక్ష్యం'

## అలంపూర్ క్షేత్రంలో వెలవెలబోయిన వైకుంఠ ఏకాదశి?

దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచి, అష్టాదశ శక్తిపీఠాలలో ఒకటైన "అలంపూర్ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి" ఆలయం వైకుంఠ ఏకాదశి పర్వదినాన కళ తప్పింది. ఏటా కోట్లాది రూపాయల ఆదాయం సమకూరుస్తున్న ఈ పుణ్యక్షేత్రంపై దేవస్థాన అధికారుల నిర్లక్ష్యం భక్తులను తీవ్ర విస్మయానికి గురిచేసింది. ముక్కోటి ఏకాదశి అంటే భక్తులతో కిటకిటలాడి, విద్యుత్ దీపాలతో వెలిగిపోవాల్సిన క్షేత్రం.. నేడు కనీస అలంకరణకు కూడా నోచుకోకపోవడం పాలకుల అసమర్థతకు అద్దం పడుతోంది.? శివకేశవుల సంగమం.. కానీ అలంకరణ శూన్యం!

?బాలబ్రహ్మేశ్వర ఆలయం అంటే కేవలం శివాలయం మాత్రమే కాదు. ఇక్కడ మహావిష్ణువు ప్రతిరూపమైన "విష్ణు సాలగ్రామం" కొలువై ఉండటం ఈ క్షేత్రం యొక్క విశిష్టత. వైకుంఠ ఏకాదశి నాడు శివకేశవుల ఆశీస్సుల కోసం భారీగా తరలివచ్చిన భక్తులకు నిరాశే ఎదురైంది.?నామమాత్రపు అలంకరణ: ఆలయ ప్రాంగణంలోని రెండు మామిడి ఆకులు, కొబ్బరి మట్టలు, అరకొర బంతి పూల దండలతో మమ అనిపించి అధికారులు చేతులు దులుపుకున్నారు.?గత వైభవానికి భిన్నంగా???? గతంలో పనిచేసిన అధికారులు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, అద్భుతమైన పుష్పాలంకరణతో ముస్తాబు చేసేవారని, నేడు ఆ వైభవం మృగ్యమైందని స్థానికులు మండిపడుతున్నారు రూ.?10కోట్ల ఆదాయం ఉన్నా.. అశ్రద్ధేనాఏటా సుమారు పది కోట్ల రూపాయల ఆదాయం గల ఈ ఆలయానికి పూల అలంకరణ చేయడానికి నిధుల కొరత ఉందా? లేక అధికారుల చిత్తశుద్ధి లోపమా? అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం ఎంతో ఆశతో వచ్చిన భక్తులు, ఆలయం వెలవెలబోతుండటం చూసి అధికారుల తీరును తీవ్రంగా తప్పుబడు తున్నారు.?"తెలంగాణలోనే అతిపెద్ద క్షేత్రంగా విరాజిల్లుతున్న అలంపూర్లో ఇలాంటి పరిస్థితి రావడం చాలా బాధాకరం. పండుగ పూట భక్తి భావం ఉట్టిపడాల్సిన ఆలయం, అధికారుల నిర్లక్ష్యం వల్ల కళావిహీనంగా మారింది. "చుట్టపు చూపుగా వచ్చిపోయే ఈవో తోచుట్టూరా సమస్యలు

ఇంత పెద్ద ఆలయానికి స్థానికంగా ఉండే ఈవో లేకపోవడంతో ఇంచార్జి ఈవో వారానికి నాలుగు గంటలు చుట్టూ చుట్టూగా వచ్చి వెళ్ళిపోతుంది. దీంతో ఆలోచిస్తూ ప్రతినిత్యం సమస్యలు తాండవిస్తున్నాయి. రికార్డులలో లెక్కలు మాత్రం ఆకాశానంటే విధంగా చూపిస్తారు వాస్తవిక పరిస్థితుల్లో ఆలయం నిర్లక్ష్యానికి గురవుతుంది. – ఆవేదనలో భక్తులు?అధికారులు ఇప్పటికైనా స్పందించి, ఇలాంటి పర్వదినాల్లో క్షేత్రం యొక్క ప్రాశస్త్యాన్ని కాపాడేలా, భక్తుల మనోభావాలను గౌరవించేలా చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నా, క్షేత్రాన్ని అభివృద్ధి చేయడంలోనూ, పండుగలను వైభవంగా నిర్వహించడంలోనూ విఫలమవుతున్న అధికారులపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నాంపల్లి ఎగ్జిబిషన్ తో స్టాల్స్

## ఎంపికపై విచారణ జరపాలి

హైదరాబాద్ ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏటా నిర్వహించే నాంపల్లి ఎగ్జిబిషన్ నుమాయిష్ లో స్టాల్స్ ఎంపిక అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలని పలువురు స్టాల్స్ నిర్వాహకులు డిమాండ్ చేశారు. తెలంగాణ జన సమితి నాయకులతో కలిసి బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాల్స్ నిర్వాహకుడు అక్బర్ అలీ ,గాంధీ దర్శన్ కార్యదర్శి ప్రసాద్ తో కలిసి జన సమితి గ్రేటర్ అధ్యక్షుడు నర్సయ్య మాట్లాడారు. నుమాయిష్ లో మొత్తం 3 వేలకు పైగా స్టాల్స్ ఏర్పాటు చేస్తే , అధికారిక లెక్కల్లో మాత్రం 2 వేల స్టాల్స్ మాత్రమే చూపిస్తున్నారని తెలిపారు. మిగిలిన 15 వందల స్టాల్స్ ను ఏ పద్దతిలో కేటాయిస్తున్నారో బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సొసైటీ లెక్కల ప్రకారం మినిమం స్టాల్ కు లక్ష రూపాయల రెంట్ ఉంటుందని , కానీ ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు అదనంగా రెండు నుండు మూడు లక్షల వసూలు చేస్తున్నారని ఆరోపించారు. స్టాల్స్ కేటాయింపు కూడా పారదర్శకంగా జరపడం లేదని... కేవలం కొన్ని స్టాల్స్ కు మాత్రమే బహిరంగ వేలం వేస్తున్నారని పేర్కొన్నారు. మిగిలిన స్టాల్స్ కు వారిని నచ్చిన వాళ్లకు ఇష్టమైన ధరలకు కేటాయిస్తున్నారని విమర్శించారు. గత ఏడాది సొసైటీ కన్వీనర్ , ప్రస్తుత స్టాల్స్ అలట్మెంట్ అడ్వైజర్ ప్రభ శంకర్ కనుసన్నల్లోనే అవకతవకలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్టాల్స్ కేటాయింపు పై ఒక కమిటీ వేసి , విచారణ జరిపించాలని... అప్పుడే సొసైటీ చేస్తున్న అక్రమాలు బయటపడతాయన్నారు. స్టాల్స్ కేటాయింపులో స్థానికులకు అన్యాయం జరుగుతుందని , గోషామహల్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు స్టాల్స్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయం ఐటి శాఖ మంత్రి , సొసైటీ అధ్యక్షుడు శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లామని , సొసైటీ సభ్యుల అవినీతి త్వరలోనే బయటపడుతుందని నర్సయ్య అన్నారు. గాంధీ దర్శన్ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ... ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ఉన్న గాంధీ దర్శన్ బిల్డింగ్ ను ఎగ్జిబిషన్ సొసైటీ అక్రమించుకుందని అన్నారు. గాంధీజీకు సంబంధించిన వస్తువులను బయట పడేసి , గాంధీ దర్శన్ బిల్డింగ్ ను కూడా స్టాల్స్ కు కేటాయించి... మహాత్మా గాంధీని అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు.

# అడ్డురోడ్డు కేంద్రంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు

## కూటమి నేతల సంబురాలు

అనకాపల్లి అడ్డురోడ్డు కేంద్రంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు నేపథ్యంలో నక్కపల్లి హోం మంత్రి అనిత నివాసం వద్ద ఎన్డీఏ కూటమి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, హోం మంత్రి అనిత చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని, అనితమ్మ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేసారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం మంత్రి అనితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిసారు.

పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ అడ్డురోడ్డు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషం. అధికారులు కూడా ఇప్పటికే స్థలాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం మంత్రి అనితకు ప్రత్యేక ధన్యవాదాలు. పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం హోం మంత్రి అనిత నిరంతరం కష్టపడుతున్నారు. 2014 నుండి 2019 వరకు మంత్రి అనిత సారథ్యంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం 2019 నుండి 2024 వరకు అనేక పోరాటాలు చేశారు. పాయకరావుపేట నియోజకవర్గానికి మంత్రి పదవి తీసుకురావడమే కాకుండా, కూటమి ప్రభుత్వానికి ప్రతిష్టను పెంపొందించడానికి ప్రయత్నం చేస్తున్నారు. పేట నియోజకవర్గంలో స్టీల్ ప్లాంట్ బొమ్మల పరిశ్రమతో పాటు అనేక పరిశ్రమలు తీసుకురావడంలో మంత్రి అనిత కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ ప్రాంతంలో లక్షలాదిమందికు ఉద్యోగ అవకాశాలు రానున్నాయి వ్యాపార రంగం కూడా ఈ ప్రాంతంలో పెరగనుంది. కొత్తగా వచ్చిన ఎలమంచిలి కొత్త పెళ్ళికొడుకు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారు. అసలు అడ్డరోడ్డు సంగతి నీకేం తెలుసు ధర్మ శ్రీ? అడ్డురోడ్డు వ్యాపార రంగానికి కూడలి. ఎలమంచిలిలో రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తాం అనుకున్నప్పుడు గత ఐదు సంవత్సరాలు మీ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు.

నేరం, ఘోరం, భారం అంటున్నారు. అసలు ప్రభుత్వానికి మీరే భారం. మూడు సంవత్సరాల తర్వాత రెవెన్యూ డివిజన్ ఎలమంచిలి తెచ్చుకుంటాం అంటే,మీ ప్రభుత్వం వచ్చేది లేదు చచ్చేది లేదు.

మరో 30 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం ఖాయం. మాటలు మాట్లాడే ముందు ఆలోచించాలి. పాయకరావుపేట నియోజకవర్గం కోసం కానీ, అనితమ్మ కోసం కానీ తప్పుడు మాటలు మాట్లాడితే నాలిక కోస్తాం. ఎలమంచిలి పాయకరావుపేట పక్కపక్క నియోజకవర్గాలు. మేమంతా అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉంటామని అన్నారు.

# నాచారం లో దారుణం

## నగల కోసం వృద్ధురాలి గొంతు నులిమి హత్య

## మృతదేహాన్ని ఆంధ్ర గోదావరి నదిలో పడేసిన దుండగులు

## ఈ నెల 18న నాచారం పోలీసు స్టేషన్ లో సూరెడ్డి సుజాత మిస్సింగ్ కేసు నమోదు

## కేసును చేధించిన పోలీసులు.. ముగ్గురి అరెస్ట్

మేడ్చల్ బంగారు నగల కోసం వృద్ధురాలిని హత్య చేసిన కేసును నాచారం పోలీసులు ఛేదించారు. ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. నాచారం పోలీస్ స్టేషన్ లో సీఐ ధనుంజయ కేసు వివరాలు వెల్లడిం చారు. ఈ నెల 18న మల్లాపూర్ లోని బాబానగర్ కు చెందిన సూరెడ్డి సుజాత(65) కనిపించడం లేదని కుటుంబ సభ్యులు నాచారం పీఎస్లోలో ఫిర్యాదు చేశారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మద్దు అంజిబాబు(31) రెండు నెలల క్రితం సూరెడ్డి సుజాత ఇంట్లో అద్దెకు ఉంటూ ప్రైవేటుగా డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఒంటరిగా ఇంట్లో ఉంటున్న సుజాతను హత్యచేసి బంగారు నగలు చోరీ చేయాలని పథకం వేశాడు. ఈ నెల 18న వృద్ధురాలు సుజాత గొంతు నులిమి చంపాడు. అనంతరం తన బావమర్ది నక్కంటి యువరాజు(18), స్నేహితుడు నూకల దుర్గారావు(35) సాయంతో మృతదేహాన్ని కారు డిక్కీలో వేసుకుని ఆంధ్రప్రదేశ్ లోని కోనసీమ జిల్లాకు చేరుకుని కృష్ణ లంకలోని గోదావరి నదిలో పడేశారు. సీసీ ఫుటేజీ ఆధారంగా కోనసీమ జిల్లా, రాజోల్ మండలం, పొదులాడ జంక్షన్ వద్ద నిందితులను అరెస్టు చేసి, 4 బంగారు గాజులు, 1 గొలుసు, 2 చెవి దిద్దులను స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు.

# లిఫ్ట్ గుంతలో పడి మహిళ మృతి



రంగారెడ్డి లిఫ్ట్ గుంతలోపడి మహిళ మృతి చెందింది. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సన్ సిటీ సమీపంలోనీ మూన్ రాక్ అపార్ట్మెంట్లో తన కొడుకు ఇంటి కి శుభకార్యక్రమం కోసం లక్ష్మమ్మ (60 ) లింగయ్య (65) దంపతులు వచ్చారు. శుభకార్యం ముగించుకున్న తర్వాత లక్ష్మమ్మ లింగయ్య భార్యాభర్తలు ఇద్దరు కలిసి తిరిగి షామిర్పేట్ లో తన నివాసానికి వెళ్తున్న సమయంలో అపార్ట్మెంట్ లో ఉన్న లిఫ్ట వద్దకు వచ్చి లిఫ్ట్ డోర్ ఓపెన్ ఉందనుకొని లక్ష్మమ్మ అందులో కాలు పెట్టేసరికి ఒక్కసారిగా నాలుగవ అంతస్తు నుంచి లిఫ్ట్లో కిందపడి మృతి చెందింది.

అపార్ట్ మెంట్లో ఉన్న లిఫ్టను మెయింటెనెన్స్ కూడా లేకపోవడం తో ఈ ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఒక్కసారిగా భార్య లిఫ్ట్ లో పడి మృతి చెందగానే లింగయ్య బోరుమని ఏడ్చాడు. వెంటనే అపార్ట్మెంట్లో ఉన్న స్థానికులు చూసి ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. అప్పటికే లక్ష్మమ్మ మృతి చెందినట్టుగా వైద్యులు తెలిపారు. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**గుంటూరు ప్రజా శాంతి, భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరిక.**

రాబోయే నూతన సంవత్సరం?2026 వేడుకలను గుంటూరు జిల్లా వ్యాప్తంగా ప్రజలందరూ శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ విజ్ఞప్తి చేశారు. వేడుకల పేరుతో చట్ట నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజా శాంతి, భద్రతలను పరిరక్షించేందుకు జిల్లా పోలీస్ శాఖ విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేపట్టిందని, ప్రజలు తప్పనిసరిగా పోలీసుల సూచనలు, ఆదేశాలను పాటించాలని ఎస్పీ కోరారు. డిసెంబరు 31 రాత్రి బహిరంగ ప్రదేశాలు, రహదారులపై నూతన సంవత్సర వేడుకలు నిర్వహించరాదు.మద్యం సేవించి వాహనాలు నడపడం నేరం. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రంకన్ డ్రైవ్ నిర్వహించి, పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని, డ్రైవింగ్ లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేసే చర్యలు చేపడతామని హెచ్చరించారు. అతివేగం, బైక్ రేసింగ్, ప్రమాదకరంగా వాహనాలు నడపడం, సైలెన్సర్లు తొలగించి భారీ శబ్దాలు చేయడం, అనవసరంగా హారన్లు మోగించడం వంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తాము.డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి నిర్ణీత సమయం వరకే ప్రజలు బయట తిరిగేందుకు పోలీస్ శాఖ తరపున అనుమతించడం జరుగుతుంది. ఆ తరువాత నిబంధనలు ఉల్లంఘిస్తూ బయట తిరిగితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాము. మైనర్ డ్రైవింగ్పై కఠిన చర్యలు ? వయస్సు నిండని పిల్లలకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులు లేదా వాహన యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.?? గుంటూరు జిల్లా వ్యాప్తంగా బందోబస్తు ఏర్పాటు చేయబడింది. ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్లు, తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసి, రాత్రి గస్తీ మరియు డ్రోన్ పెట్రోలింగ్ను ముమ్మరం చేస్తాము. బహిరంగ ప్రదేశాల్లో కేక్ కటింగ్, డ్యాన్సులు, బహిరంగ పార్టీలు, రంగులు పూయడం, డీజే / లౌడ్ స్పీకర్లతో శబ్ద కాలుష్యం సృష్టించడం నిషేధం.బహిరంగ ప్రదేశాలు లేదా రహదారులపై పటాసులు, మందుగుండు సామగ్రి కాల్చితే కఠిన చర్యలు తీసుకుంటాము.?? పెద్ద సంఖ్యలో గుమిగూడి ప్రజల స్వేచ్ఛ, శాంతికి భంగం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాము.మహిళలు, యువతులపై వేధింపులు, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.?? ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి మాత్రమే మద్యం విక్రయాలు జరగాలి. నిబంధనలు ఉల్లంఘించిన మద్యం షాపులు, బార్లపై కూడా కఠిన చర్యలు ఉంటాయి. ప్రైవేట్ కార్యక్రమాలు నిర్వహించుకునే వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలి. ట్రాఫిక్ నియంత్రణ, సమూహాల నియంత్రణ (అతీనీలిట అనీనిబితీనీశ్రీ) కోసం తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలి. నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేస్తాము.ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో ఇంటివద్దనే ఆనందంగా జరుపుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడిపి డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో ఇరుక్కొని జైలుకు వెళ్లి కుటుంబ ఆనందానికి దూరం కావద్దని జిల్లా ఎస్పీ హితవు పలికారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు లేదా ఇబ్బందులు ఎదురైతే వెంటనే డయల్ 112 కు సమాచారం అందించాలని సూచించారు. పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించి బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని కోరారు.

# పీపుల్స్ స్టార్, విప్లవ సినిమాల నిర్మాత, దర్శకుడు,గొప్ప నటుడు ఆర్.నారాయణ మూర్తి

## -నేడు ఆయన జన్మదినం



)పీపుల్స్ స్టార్, విప్లవ సినిమాల నిర్మాత, దర్శకుడు,గొప్ప నటుడి గా సుపరిచితుడైన ఆర్. నారాయణ మూర్తి తూర్పుగోదావరి జిల్లా రౌతులపూడి మండలంలోని మల్లంపేట గ్రామంలో ఒక పేదరైతు కుటుంబంలో డిసెంబర్ 31, 1953లో జన్మించాడు.అమ్మ పేరు రెడ్డి చిట్టెమ్మ, నాన్న పేరు రెడ్డి చిన్నయ్య నాయడు. వీరిది అతి సాధారణ రైతు కుటుంబం. రౌతులపూడిలో 5వ తరగతి వరకు చదివాడు. రౌతులపూడిలో ఒక సినిమా థియేటర్ ఉండేది. చిన్నతనం నుండి సినిమాలలో ఆసక్తితో ఎన్టీయార్, నాగేశ్వరరావుల సినిమాలు చూసి, విరామ సమయంలో వారిని అనుకరించేవాడు. అక్కడే తన నటనా జీవితానికి పునాది పడిందని చెప్పుకున్నాడు. శంఖవరంలో ఉన్నత పాఠశాలలో చేరాడు. అక్కడే నారాయణమూర్తికి సామాజిక స్పృహ కలిగింది. సామాన్య ప్రజలకు జరిగే అన్యాయాలను గమనించి, విప్లవ ఉద్యమాలవైపు ఆకర్షితుడయ్యాడు. పెద్దాపురంశ్రీ రాజ వత్సవాయి బుచ్చి సీతయ్యమ్మ జగపతి బహద్దర్ మహారాణి కళాశాలలో బి.ఏ చదవడానికి చేరాడు. అక్కడ రాజకీయాలతో ప్రభావితుడై, సినిమాలు, రాజకీయాలు, సామాజిక బాధ్యత అనే మూడు వ్యాసంగాలపై ఇష్టాన్ని ఏర్పరచుకున్నాడు. కళాశాల ఈయన విద్యార్థిసంఘానికి అధ్యక్షుడిగానే కాకుండా కళాశాల లలిత కళల విభాగానికి కార్యదర్శిగా కూడా ఉన్నాడు. అంతేకాక తను ఉంటున్న ప్రభుత్వ హాస్టలు యొక్క విద్యార్థి అధ్యక్షునిగానూ, పేద విద్యార్థుల నిధి సంఘానికి కార్యదర్శి గానూ పనిచేశాడు. స్థానిక రిక్షా కార్మికులు ఈయనను మద్దతుకోసం సంప్రదించేవారు. నారాయణమూర్తి పట్టణ రిక్షాసంఘం అధ్యక్షుడుగా కూడా ఉన్నాడు. ఎమర్జెన్సీ కాలంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నందు వలన పోలీసులు ఈయన్ను తీసుకునివెళ్ళి విచారణ కూడా చేశారు. అంతేకాక నారాయణమూర్తి సినిమా నటి మంజులతో ఒక ప్రదర్శన ఏర్పాటు చేయించి నూతన కళాశాల నిర్మాణానికి నిధుల సేకరణ ప్రారంభించాడు. అప్పట్లో బీహార్లో వరదసహాయానికి తగిన విధంగా తోడ్పాడ్డాడు. సహవిద్యార్థులు నారాయణమూర్తిని కాలేజీ అన్నగా వ్యవహరించేవారు. ఇతడిలోని కళాతృష్ణని ఎలా కనిపెట్ట గలిగారో కానీ పరిచయం కాగానే రమేష్ బాబు హీరోగా ఆయన తీస్తున్న నీడ చిత్రంలో ఇతడికి ప్రాధాన్యత ఉన్న వేషాన్నిచ్చారు. ఆ సినిమాలో నారాయణమూర్తి కొంత ప్రాధాన్యత ఉన్న నక్సలైటు పాత్ర లభించింది. సినిమా బాగా విజయవంతమై, నారాయణమూర్తి మద్రాసులోని చోళ హోటల్లో కరుణానిధి చేతులపై వంద రోజుల షీల్డు అందుకున్నాడు. ఆ తరువాత దాసరి, రామానాయుడు, జ్యోతి శేఖరబాబు వంటి దర్శకుల ప్రోత్సాహంతో అనేక సినిమాలలో సహాయపాత్రలలో నటించాడు. దాసరి నారాయణరావు దర్శకత్వంలో నారాయణమూర్తి పూర్తిస్థాయి హీరోగా సంగీత అనే సినిమా తీశాడు. ఈ చిత్రాన్ని పూర్ణాపిక్చర్స్ పతాకంపై హరగోపాల్ నిర్మించాడు. అందులో రెండు పాటలను ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం పాడాడు. చిత్రం ఒక మోస్తరు విజయం సాధించి 50 రోజులపాటు ఆడింది. అయితే ఆ తర్వాత హీరోగా అవకాశాలు రాలేదు, చిన్నవేషాలకు కూడా తీసుకోక బాగా కష్టాలను ఎదుర్కొన్నాడు. తిండికి కూడా డబ్బులు లేని పరిస్థితి ఏర్పడింది. ఆ సమయంలోనే హీరో అవ్వాలంటే మొదట దర్శకునిగా నిలదొక్కుకోవాలని అనుకున్నాడు. దర్శకునిగా పూర్వానుభవం లేకపోవటం వలన, ఎవరూ సినిమా తీసే అవకాశం ఇవ్వలేదు. షూటింగులు ఉన్నప్పుడల్లా దాసరి పనితీరును గమనిస్తూ ఉండేవాడు. దర్శకునిగా తనకు తాను అవకాశమిచ్చుకోవటానికి తనే నిర్మాత అయితే కానీ కుదరదని గ్రహించి, స్నేహితులకు తన ఆశయం తెలియజేయగా, వాళ్లు కొంతమంది నారాయణమూర్తి సినిమా నిర్మించడానికి సహాయం చేశారు. అందుకే తన బ్యానరుకు "స్నేహ చిత్ర" అని పేరు పెట్టుకున్నాడు. భారత-రష్యా స్నేహ కరచాలనాన్ని చిహ్నంగా ఎంచుకున్నాడు. నారాయణమూర్తి నిర్మాత, దర్శకుడిగా తన మొదటి సినిమా అర్థరాత్రి స్వతంత్రం చిత్రీకరణను 1984 జూన్ 10న రంపచోడవరంలో ప్రారంభించాడు. ఆ సినిమా పదహారున్నర లక్షల పెట్టుబడితో పూర్తయింది. సెన్సారుతో వచ్చిన చిక్కులను కొంతమంది వ్యక్తుల సహకారంతో అధిగమించి సినిమాను 1986, నవంబరు 6, టి.కృష్ణ వర్ధంతి రోజున విడుదల చేశాడు. ఆ సినిమాలోనారాయణమూర్తి ఒక నక్సలైటు పాత్రను పోషించాడు. ఈ సినిమా ఊహించినంతగా విజయవంతమై చరిత్ర సృష్టించింది. ఈ సినిమా విజయవంతమవటానికి వంగపండు ప్రసాదరావు వ్రాసిన పాటలు, పి.ఎల్.నారాయణ సంభాషణలు, నారాయణమూర్తి కథ, చిత్రానువాదము, దర్శకత్వం ఎంతగానో దోహదం చేశాయి. నారాయణమూర్తి సినిమాలన్నీ సమకాలీన సామాజిక సమస్యలు ఇతివృత్తంగా తీసినవే. ఈయన చిత్రీకరించిన సినిమాల్లో నిరుద్యోగం, ప్రపంచ బ్యాంకు విధానాలు, డబ్ల్యూటీవో ఒప్పందం, తృతీయ దేశాల సమస్యలు, పర్యావరణ సమస్యలు, ఆనకట్టలు, నిర్వాసితుల సమస్యలు, భూ సమస్యలు, రాజకీయ అతలాకుతలాలు మొదలైనటువంటి వాటికి అద్దంపట్టాడు. అందువలన బాధిత ప్రజలు ఈయన సినిమాలలోని పాత్రలలో మమేకమైపోయేవారు.ఆ తరువాత వచ్చిన సినిమాలలో దండోరా సినిమా సారా వ్యతిరేక ఉద్యమం చేపట్టడానికి మహిళలకు స్ఫూర్తినిచ్చింది. ఎర్రసైన్యం భూపోరాటానికి అజ్యం పోసింది. చుండూరు సంఘటనను చిత్రీకరించిన లాల్ సలాం పెద్ద ఎత్తున కలకలం రేపింది. ఆ సినిమా తీసినందుకు పోలీసులు నారాయణమూర్తిని విచారణ చేశారు. కొన్నాళ్ళు ఆ సినిమాను నిషేధించారు కూడాను. నారాయణమూర్తి సినిమాల్లో ద్వంద్వార్ధ సంభాషణలు, పెద్ద పెద్ద సెట్టింగులు, పేరుమోసిన నటీనటవర్గం, ప్రత్యేక హాస్య సన్నివేశాలు, యుగళగీతాలు మొదలైనవి ఉండవు. వాస్తవ సమస్యలను చిత్రీకరించి సామాన్యప్రజల మనసులను ఆకట్టుకోవటం మీదే ఆధారపడిన సినిమాలవి. 2009 మార్చి వరకు నారాయణమూర్తి కథానాయకునిగా నటించిన 26 సినిమాలలో 10 సినిమాలు విజయవంతమయ్యాయి. అవి విడుదలైన క్రమంలో - అర్ధరాత్రి స్వతంత్రం, అడవి దీవిటీలు, లాల్సలాం, దండోరా, ఎర్రసైన్యం, చీమలదండు, దళం, చీకటి సూర్యులు, ఊరు మనదిరా, వేగుచుక్కలు. నారాయణమూర్తి ఏ ఆడంబరాలు లేకుండా సాధారణ జీవితం గడపటానికి ఇష్టపడతాడు. అవివాహితుడైన నారాయణమూర్తిని ఎందుకు పెళ్ళిచేసుకోలేదని ఎవరో గతంలో ప్రశ్నిస్తే, అదంత చర్చించదగ్గ అంతర్జాతీయ సమస్యేమీకాదని దాటవేశాడు. తన జీవిత భాగస్వామి తన ప్రజాజీవితానికి ఎక్కడ అడ్డువస్తుందో అనే అనుమానంతో పెళ్ళి చేసుకోలేదట. సినీ దర్శకనిర్మాతగా 19 సినిమాలను తీసి, 25 సినిమాలలో నటించి ఎంతో ఎత్తుకు ఎదిగినప్పటికీ, ఈయనకు సొంత ఇల్లు కానీ, సొంత కారు కానీ లేవు. ఈయనకు తెలుగుదేశం పార్టీ రెండుసార్లు కాకినాడ లోక్‌సభ స్థానం, కాంగ్రెస్ పార్టీ తుని అసెంబ్లీ సీటు ఇవ్వజూపినా, రాజకీయాలలో ప్రవేశించే ఉద్దేశం లేకపోవటం వలన తిరస్కరించాడు.నారాయణమూర్తి కి అంటరానితనం దుర్మార్గంవంటివి ఇష్టం ఉండవు.బర్త్ డే లు, మదర్స్ డే లు, ఫాదర్స్ డేలు జరుపుకోవటం నచ్చవు.పునర్జన్మ, స్వర్గం, నరకం, ఖర్మ సిద్ధాంతం నమ్మడు.ఏడిస్తేనే నీ కష్టాలు తొలుగుతాయనుకుంటే ఏడువు అన్న బుద్ధుడి సూక్తి నచ్చి ఏడుపు మానాను.కారల్ మార్క్స్ అంతటి వారు కూడా దేవుడు లేడని చెప్పలేదు. నేను భారతీయుణ్ణి. ముఖ్యంగా హిందువుని. ఆ సంప్రదాయాల మధ్య పుట్టి పెరిగిన వాణ్ణి. చెట్లలో, పుట్టలలో, గట్టులలో చివరకు విష సర్పాల్లో కూడా దైవాన్ని చూసే గొప్ప సంస్కృతి మనది. ఆ సంస్కృతిని ఆకళింపు చేసుకున్నాను కాబట్టే నాకు దేవుడంటే నమ్మకం.సాధారణమైన జీవితం గడపడానికి కారణం నా 'మెంటాలిటీ'. చిన్నప్పట్నుంచీ నేను ఇంతే. నా అభిరుచుల్ని, అభిప్రాయాల్ని, మనోభావాల్ని మార్చుకోలేని అశక్తుణ్ణి. పదిమందీ నన్ను చూసి గొప్పగా చెప్పుకోవాలని నేను ఇలా ఉండను. ఇలా బతకడమే నాకిష్టం. నా రూమ్‌లో చాప, దిండు మాత్రమే ఉంటాయి.. వేప పుల్లతో పళ్లు తోముకుంటా. సబ్బుతో స్నానం చేయను. మొహానికి పౌడర్ రాయను. నా స్వభావం ఇది. చెట్లకింద కూర్చోడం, జనంతో మమేకమవ్వడం.. ఇవే నాకు ఆనందాన్నిచ్చేవి. ఎవరో ఏదో అనుకుంటారని నా స్వభావాన్ని మార్చుకోలేను. మా గురువుగారు నన్ను 'పీపుల్స్ స్టార్' అన్నారు. 'జననాట్యమండలి గజ్జ ఆగిన చోట... ప్రజల గళాన్ని వినిపిస్తున్నాయి నారాయణమూర్తి సినిమాలు' అన్నాడు గద్దరన్న. స్వదేశీ భారతి అనే ప్రఖ్యాత బెంగాలీ రచయిత ఆయన రాసిన 'ఆరణ్యక్' బుక్‌పై ముఖచిత్రంగా నా బొమ్మ వేశాడు. పూరిజగన్నాథ్ తన 'కెమెరామెన్ గంగతో రాంబాబు' చిత్రాన్ని నాకు అంకితమిచ్చాడు. నాకు ఈ తృప్తి చాలు.పెళ్లి విషయంలో కూడా నాకంటూ కొన్ని కచ్చితమైన అభిప్రాయాలుండేవి. దానికి పెద్దలు ఒప్పుకోలేదు. నేను అభిప్రాయం మార్చుకోలేదు. చివరకు ఒంటరిగా మిగిలిపోయా.దేవుడు నన్ను అన్ని విషయాల్లో కింగ్‌ని చేసి ఆ ఒక్క విషయంలో అన్యాయం చేశాడు. ఇంటికెళ్లగానే.. ఒంటరితనం కమ్మేస్తుంది. జ్వరం వచ్చినప్పుడు పలకరించే నాథుడు లేకుండా ఒంటరిగా ముడుచుకొని పడుకొని ఉంటాను. తోడులేని నా జీవితం కూడా ఓ జీవితమేనా. ఏ గోంగూరో, లేక చేపల పులుసో తినాలనిపించినప్పుడు, అవి హోటల్లో దొరకనపుడు... అదే నాకంటూ ఓ భార్య ఉంటే వండి పెట్టేది కదా అనిపిస్తుంది. మేం సెటిల్ అవ్వలేదు. అయ్యాక పెళ్ళి చేసుకుంటాం అనే ధోరణి మానండి. ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులో జరగాలి. చక్కగా పెళ్ళి చేసుకోండని పిలుపునిచ్చారు. పేరుప్రఖ్యాతుల కోసం మాత్రమే జీవించేవాడికి మానసిక శాంతి ఉండదని ఆయన గతంలో పేర్కొన్నారు.

# పోలీస్ శాఖ తరపున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు :

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

## తాత్కాలిక ఆనందం కోసం భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు.

## ఆనందంగా వేడుకలు జరుపుకోండి?

## కానీ చట్టానికి లోబడి మాత్రమే




డిసెంబర్ 31వ తేదీ రాత్రి 10.00 గంటల నుండి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించబడుతుంది. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి, బైండ్‌ఓవర్ చర్యలు తీసుకోవడం జరుగుతుంది.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలు డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలకు దూరంగా ఉండాలని పలు సూచనలు చేస్తూ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ గారు ఒక ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, షీ టీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో కలిసి ప్రమాదాల నివారణ, అక్రమ సిట్టింగులు, బహిరంగంగా మద్యం సేవించడం, గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధించడం వంటి సంఘటనలను అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణతో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించబడుతుంది.?? ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలను అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు పొందాలి. కార్యక్రమాల్లో అశ్లీల నృత్యాలకు అనుమతి ఉండదని, అలాగే వేడుకల ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు, సెక్యూరిటీ సిబ్బంది నియామకం తప్పనిసరి అని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆర్కెస్ట్రా, డీజేలు, మైకుల వినియోగం, బాణసంచా పూర్తిగా నిషేధించబడింది. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.?? మద్యం దుకాణాలు, వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లు ప్రభుత్వము అనుమతించిన సమయపాలనను తప్పనిసరిగా పాటించాలి.

డిసెంబర్ 31 రాత్రి 10.00 గంటల నుండి నిర్వహించే స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్‌లో మద్యం సేవించి నిర్లక్ష్యంగా, వేగంగా వాహనాలు నడిపిన వారిని అదుపులోకి తీసుకొని వాహనాలు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం, బైండ్‌ఓవర్ వంటి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.?? ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.?? ముఖ్యంగా యువతపై ఏదైనా కేసు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు, విదేశీ ప్రయాణాల కోసం వీసాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. యువత మద్యం సేవించకుండా జాగ్రత్త వహించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.?? వేడుకల సందర్భంగా ఎలాంటి అపశ్రుతులు జరగకుండా వాహన తనిఖీలు, పెట్రోలింగ్, పికెట్స్, మఫ్టీ టీమ్స్, ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు వంటి ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, కుటుంబ సమేతంగా తమ ఇళ్లలో సంతోషంగా, చట్టబద్ధంగా నిర్వహించుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# నగరంలో ఎకో ఫ్రెండ్లీ ఇంటీరియర్ ఉత్పత్తులు

హైదరాబాద్ దేశంలోని సంపన్న వర్గాలు  యూరోపియన్ ఇంటీరియర్ పై ఆసక్తి చూపిస్తున్నారు .ఈ నేపథ్యంలో యూరోపియన్ తో పాటు జర్మనీ,జపాన్ దేశాలకు చెందిన ఇంటీరియర్ ఉత్పత్తులతో కొత్తగా ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు  యువ ఇంటీరియర్ డిజైనర్లు తెలిపారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో త్వరలో కొత్త స్టూడియోను లాంచ్ చేయనున్నట్లు వెల్లడించారు .ఇంటికి ఇంటీరియర్ అందాన్ని తీసుకువస్తుందని...ఎకో ఫ్రెండ్లీ ఇంటీరియర్ ఉత్పత్తులతో సరికొత్త డిజైన్స్ ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు .తెలుగు రాష్ట్రాల్లోని కస్టమర్లకు ఇప్పటికే తాము యూరోపియన్ ఇంటీరియర్ డిజైన్స్ అందించామని...త్వరలోనే స్టార్ట్ ఫ్ తరహాలో కొత్త స్టోర్ ను లాంచ్ చేయనున్నట్లు వారు తెలిపారు .  యూరోపియన్ ఇంటీరియర్ డిజైన్స్  ఇక్కడే తయారు చేసేందుకు ఇన్వెస్టర్లు సైతం ముందుకు వచ్చారని...లోకల్ కమ్యూనిటీకి ఉపాధి కల్పించేలా ప్రణాళిక రచించినట్లు వారు తెలిపారు .త్వరలో తమ ఇద్దరి భాగస్వామ్యంతో ఇండియాలోని అన్ని రాష్ట్రాల్లో ఎక్స్ పీరియన్స్ సెంటర్లు సైతం ఏర్పాటు చేసేలా ప్లాన్ చేసుకుంటున్నట్లు వెల్లడించారు .

# జడ్పీ స్కూలు ను తనిఖీ చేసిన కలెక్టర్



కర్నూలు హోళగుంద  మండలం ఎల్లార్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, పరీక్షలకు సంసిద్ధత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు.

# నాగుల చెరువు వద్ద విగ్రహాల కలకలం .



బద్వేలు బైపాస్ రోడ్డు లోని నాగుల చెరువు వద్ద శివుడు మరియు అమ్మవారు విగ్రహాలను ఏర్పాటు చేసిన గుర్తుతెలియని వ్యక్తులు .....అక్రమంగా ఎటువంటి పర్మిషన్ లేకుండా దేవుని విగ్రహాలను ఏర్పాటు చేశారని రెవిన్యూ వారికి సమాచారం రావడంతో చెరువు వద్దకు చేరుకున్న బద్వేల్ రెవిన్యూ సిబ్బంది....అక్రమంగా ఏర్పాటుచేసిన దేవుని విగ్రహాలను రెవెన్యూ సిబ్బంది రెవిన్యూ వాహనంలో విగ్రహాలను బద్వేల్ రెవిన్యూ ఆఫీసుకు తరలించిన సిబ్బంది....దేవుని విగ్రహాలను బద్వేల్ రెవెన్యూ కార్యాలయం లోపల ఉంచి దేవుని విగ్రహాలకు ప్రత్యేక చేసిన బద్వేల్ తాసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు మరియు సిబ్బంది .....దేవుని విగ్రహాలను ఎక్కడో పడేయకుండా రెవిన్యూ కార్యాలయంలో లోపల పూజలు చేయడంతో రెవెన్యూ సిబ్బందికి అభినందనలు తెలుపుకుంటున్న బద్వేల్ ప్రజలు

# భూపాలపల్లి ఎస్సీ బాలికల గురుకులంలో వార్డెన్ అరాచకం

## విద్యార్థినిని కొట్టిన భవాని సస్పెండ్

భూపాలపల్లి జిల్లా ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో వార్డెన్ భవాని వ్యవహారం కలకలం రేపింది. డిగ్రీ చదువుతున్న విద్యార్థినిని విచక్షణారహితంగా కొట్టిన ఘటనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో జిల్లా కలెక్టర్ స్పందించారు. ఘటనను తీవ్రంగా పరిగణించిన కలెక్టర్, వార్డెన్ భవానిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.విద్యార్థినిపై శారీరక దాడి చేయడమే కాకుండా, వార్డెన్‌పై పలు ఆరోపణలు ఉన్నట్టు అధికారుల దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని జిల్లా మహిళా అభివృద్ధి అధికారి (ఆచిూ)కి కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విచారణలో బాధిత విద్యార్థినికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అలాగే గురుకులాల్లో విద్యార్థినుల భద్రతకు ఎలాంటి లోటు ఉండకూడదని సూచించారు.ఈ ఘటనతో గురుకుల విద్యాసంస్థల్లో క్రమశిక్షణ, పర్యవేక్షణపై ప్రశ్నలు తలెత్తాయి. విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని జిల్లా అధికారులు వెల్లడించారు.

# శ్రీరామ నామస్మరణతో మార్మోగిన భద్రాది

భద్రాది జిల్లా: డిసెంబర్ 30  మంగళవారం తెల్లవారు జాము నుండి గౌతమి తీరాన భక్తజనులు శ్రీరామనామస్మరణ చేస్తుండగా భద్రాచలం పట్టణంలో శ్రీసీతారామ చంద్రస్వామి గరుడ వాహనంపై రూడుడై గజవాహనంపై సీతమ్మ తల్లి, హనుమత్ వాహనం పై లక్ష్మణ స్వామి తెల్లని మేఘాల వలె అనుకుంటు న్న ధూప ముంజరాల మధ్య నుండి భక్తులకు దర్శనం ఇవ్వడం తో పాటు.. సాక్షాత్తు ఆ వైకుంఠాన్ని తలపించింది.. ఇది కనులారా చూడడానికి తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తజనం గోదావరి కరకట్ట, ఇసుక తిన్నెలపై ఎదురుచూస్తూ జై శ్రీరాం.. జైజై శ్రీరాం అంటూ హర్షధ్వానాలు చేస్తుండగా.. బాణసంచా మోతల నడుమ వైభవోపేతంగా సాగింది.ఏటా ముకోటి ఏకాదశి పర్వదినం ముందు రోజు గోదావరి నదిలో హంసాలంకృత తెప్పపై సీతారామ చంద్రస్వామిని విహరింపజేయడం ఆనవాయితి గా వస్తున్నది...

సోమవారం సాయంత్రం 4 గంటలకు శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం నుంచి సీతారామచంద్ర లక్షణ స్వాములను అందంగా అలంకరించిన పల్లకిలో భాజాభజంత్రీలు, మేళతా ళాలు, వేద పండితుల మంత్రోచ్ఛారణలు, భక్తుల కోలాటాల నడుమ గోదావరి నదికి తీసుకొచ్చారు.హంసాలంకృత తెప్పపై స్వామివారిని ఆసీనులను చేసి ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, వేద పఠనం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక ప్రసాద నివేదన గావించారు. హంస వాహనం చుట్టూ బలిహరణం(పొంగలి) వేశారు. గోదావరి నదిపై అరుణ వర్ణ కాంతి వెదజల్లుతుండగా సీతారామచంద్రస్వామి వారు హంసాలంకృత లాంచీలోకి అలంకరించిన విద్యుద్దీప కాంతులతో మరింత శోభాయమానంగా దర్శనమిచ్చారు.పండితుల వేద పఠనం, మంగళవాయిద్యాల నడుమ స్వామివారిని గోదావరి నదిపై విహరింప జేయడం, మరోవైపు బాణసంచా మోతలతో నదీ తీరం హోరెత్తించింది. ఐదు పర్యాయాలు హంసాలం కృత తెప్పపై స్వామివారి జల విహారం చూడముచ్చ టగా కొనసాగింది. తర్వాత స్వామివారు గోదావరి నుంచి భద్రాద్రి రామాలయానికి బయలుదేరారు. కలెక్టర్ జితేశ్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్, దేవస్థానం ఈవో కె.దామో దరరావు, స్థానాచార్యులు కేఈ స్థలశాయి, ప్రధాన అర్చకులు వైదిక సిబ్బంది పాల్గొన్నారు.

## బద్వేల్ లో బద్వేల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ 85-86 టెన్త్ క్లాస్ బ్యాచ్  క్యాలెండర్ ఆవిష్కరణ



బద్వేల్ ప్రభుత్వ పెన్షనర్స్ ఆఫీసు నందు న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో బద్వేల్ ఫ్రెండ్స్85-86 బ్యాచ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. వెంకటసుబ్బయ్య గౌరవ అధ్యక్షులు సాగర్ ఉపాధ్యక్షులు ఆవుల చిన్ని మల్లికార్జున ప్రింటింగ్ ప్రెస్ శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి కొత్తూరు.వెంకటరమణ ఉప కార్యదర్శులు చెన్నం శెట్టి. చెన్నకేశవులు కాకర్ల. చెన్నారెడ్డి ఆర్టిసి కండక్టర్ హుస్సేన్ గుప్త. వెంకటసుబ్బయ్య కమిటీ సభ్యులు పాల్గొని న్యూ క్యాలెండర్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# రోడ్డు ప్రమాదంలో భార్య మృతి..భర్త కు గాయాలు



తిరుపతి ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీ కొన్న ఘటనలో భార్య మృతి చెందగా భర్తకు గాయాలు అయ్యాయి.  గరుడ వారధి ఫ్లైఓవర్ శ్రీనివాసం సమీపంలో మంగళవారం తెల్లవారుజామున ఘటన జరిగింది. మృతురాలు డి. చంద్రకళ (40). మృతురాలు భర్త నాగరాజు కు గాయాలు కావడం ఆసుపత్రికి తరలించారు. జీవకోన రాజీవ్ గాంధీ కాలనీకి చెందిన భార్యాభర్తలు. ద్విచక్ర వాహనంలో అప్పలాయగుంట దైవదర్శనానికి ద్విచక్ర వాహనంలో వెళుతుండగా గుర్తు వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న ఈస్ట్ పోలీసులు మృతదేహాన్ని రుయా మార్చురీ కి తరలించారు. తిరుపతి ఈస్ట్ పోలీసులు ప్రమాద ఘటనపై విచారిస్తున్నారు.

## సినీ డాన్సర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షురాలుగా సుమలత

హైదరాబాద్ సినీ డాన్సర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన సుమలతను తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షులు ఇమ్మడి సతీష్ సన్మానించారు. . సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఈ మేరకు జరిగిన సన్మాన సభలో ఆయన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్,సుమలత దంపతులను సన్మానించారు.పలువురు డాన్స్ మాస్టర్లు సన్మాన సభలో పాల్గొని వారిని అభినందించారు.ఈ సందర్భంగా జానీ మాస్టర్ మాట్లాడుతూ తెలుగు యువత అధ్యక్షులు ఇమ్మడి సతీష్ ఇండస్ట్రీలో ఎవరికి ఎక్కడ కష్టం వచ్చినా తక్షణమే స్పందించి తన వంతు సహాయం చేస్తారని అన్నారు.అందుకే ఇమ్మడి సతీష్ ను ఒక సహోదరునిగా తను గౌరవిస్తానని ఇమ్మడి సతీష్ లాంటి వారు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఏ కుద్దుస్, మాధవి, ఎర్రోళ్ల రమేష్, నిరంజని, తాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.


## దేవనకొండ నుండి ఆదోనికి మాత్రమే బస్సు సర్వీస్ నడపాలి.

## ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావు కు సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం.



దేవనకొండ డిసెంబర్ 30 దేవనకొండ నుండి ఆదోనికి మాత్రమే రెండు పూటలా బస్సు సర్వీసును నడపాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావును సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు లు కోరారు. మంగళవారం పత్తికొండ ఆర్టిసి ప్రాంగణంలో సిపిఐ బృందం ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమలరావును కలిసి పలు సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవనకొండ మండలము నుండి నిత్యం ఆదోనికి రాకపోకల నిమిత్తం ప్రజలు ఎక్కువ సంఖ్యలో ప్రయాణం కొనసాగిస్తుంటారని పేర్కొన్నారు. ప్రస్తుతము ఆదోని వయా ఆస్పరి, దేవనకొండ మీదుగా కర్నూలుకు ఒకసారి మాత్రమే సర్వీసు నడుపుతున్నారు. దీనివలన ప్రయాణికులు మధ్యాహ్నం నుండి రాత్రి వరకు బస్సు కోసం వేచి చూసే ధోరణి ఎక్కువగా ఉందన్నారు. ప్రతిరోజు వందల సంఖ్యలో ఆదోనికి ప్రయాణం చేసేవారు తిరిగి వచ్చే సమయంలో పత్తికొండ మీదుగా పత్తికొండ, ఆస్పరి మీదుగా దేవనకొండకు చేరుకుంటున్నారని తెలిపారు. దీనివలన మహిళలు, గర్భిణీలు, వృద్ధులు, పిల్లలు వ్యయ ప్రయాస ఎదుర్కోవలసి వస్తోందన్నారు. కావున ప్రయాణికుల సౌలభ్యం దృష్ట్యా  కేవలము దేవనకొండ నుండి వయా ఆస్పరి మీదుగా ఆదోనికి మాత్రమే బస్సు సర్వీసును కనీసం రెండు పూటలైన నడపగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు.. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న ప్రజలుఈ పర్వదినం రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే సకల పుణ్యాలు లభిస్తాయని పురాణాలు చెబుతున్నాయన్న సీఎం చంద్రబాబు ఈ పవిత్ర పండుగ సందర్భంగా ప్రజలందరికీ మంచి జరగాలని సందేశాన్ని ఇచ్చారు..వైకుంఠ ఏకాదశి పవిత్ర పర్వదినాన్ని తెలుగు ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రమైన వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే సకల పుణ్యాలు లభిస్తాయని పురాణాలు పేర్కొంటున్నాయని ముఖ్యమంత్రి అన్నారు.ఈ పవిత్ర పండుగ సందర్భంగా ప్రజలందరికీ మంచి జరగాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు తన 'ఎక్స్' ఖాతా ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షల సందేశాన్ని పంచుకున్నారు.

# విద్యార్థి చరణ్ బావిలో పడి మృతి

## విద్యార్థి భౌతికాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పుట్టపర్తి ఎమ్మెల్యే

## అంత్యక్రియలకు హాజరై తల్లిదండ్రులను ఓదార్చిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కొత్తచెరువు :30 కొత్త చెరువు మండలం మిర్జాపురానికి చెందిన ఎస్టీ వర్గానికి చెందిన హనుమంతు కుమారుడు తలమర్ల ప్రభుత్వ పాఠశాలలో 10 వతరగతి చదివే విద్యార్థి చరణ్ (15) సమీపంలోని బహిర్భూమికి వెళ్లి అక్కడే ఉన్న బావిలో పడి మృతి చెందారు. ఈ మరణ వార్త తెలుసుకున్న పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి బావిలో పడిన విద్యార్థి చరణ్ మృతదేహాన్ని తక్షణం వెలికి తీయాలని స్థానిక పోలీసులకు ,ప్రభుత్వ అధికారులకు  సూచించారు. బావిలో పడిన  విద్యార్థి మృతదేహాన్ని తీయడానికి పోలీసులు మోటార్ల సహాయంతో చరణ్ మృతదేహాన్ని బయటకి తీశారు. విద్యార్థి చరణ్ అంత్యక్రియలకు  మంగళవారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా హాజరయ్యారు. చరణ్ భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు చదువుకునే విద్యార్థి చరణ్ మృతి అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తీవ్ర తీవ్ర విషాదానికి గురై కన్నీటిపర్యంతమైన తల్లిదండ్రులు హనుమంతు సాయమ్మను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఓదార్చారు. తల్లిదండ్రులకు ఆ దేవుడు కడుపుకోత మిగిల్చాడని ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. 10 వ తరగతి చదివే విద్యార్థి చరణ్ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్ర విచార వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వపరంగా ఆ కుటుంబానికి అండగా ఉండి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కొత్తచెరువు మండల టిడిపి కన్వీనర్ వడ్డెర్ల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు ,రామకృష్ణ ,తలమర్ల సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి, టీడీపీ సీన నాయకులు సాలెక్కగారి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి ,సూరి , కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కి ఎన్నికైన నూతన ప్రజాప్రతులుకు ఘన సన్మానం



**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 30 (ప్రజాబలం)** ఖమ్మం కుమ్మర శాలివాహన ప్రజాపతి(ఖుర్గా) మరియు శ్రీ మొల్లమాంబ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలోని కొలిచలం బ్రహ్మయ్య నివాసంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన కుమ్మర కులం కు సంబంధించిన సర్పంచులుకు ఉప సర్పంచులుకు మరియు వార్డ్ మెంబర్ లకు ఘనంగా సత్కరించి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు చిలువేరు పూర్ణమ్మ కోదూరు ఉమాదేవి ఇటీవల డాక్టర్ పట్టా పొందిన కుడారపు సూరిబాబు ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్స్ ఘనంగా సన్మానం చేసినారు ఈ కార్యక్రమం కీ ముఖ్య అతిథులుగా గుమ్మడిదల వెంకట నారాయణ చిలువేరు జనార్ధన్ మల్లెల వీరనారాయణ, ధరిపల్లి మహేష్ మొగిలిచర్ల సైదులు దరిపల్లి చంద్రశేఖర్ కొలిచలం గీత దరిపల్లి వీరబాబు గంగాధర వీరయ్య ఎస్పీ సుబ్బారావు వన్నాపురం హరినాథ్ కుదురుపాక నరసయ్య దరిపల్లి వెంకటనారాయణ రామకృష్ణ రాజు బడిషా శంకర్రావు కొలిచలం స్వామి తిగ్గుల శ్రీను ఎల్ఐసి వెంకటేశ్వరరావు కోడూరు కిరణ్ పాలవెల్లి వెంకటేశ్వరరావు మామిడి హనుమంతరావు ఓరుగంటి శేషగిరిరావు లక్ష్మణరావు అలవాల లింగయ్య చిలువేరు బుచ్చిరామయ్య కోడూరు వీర కృష్ణ కొత్తపల్లి వెంకటేశ్వరరావు కొలిచలం బ్రహ్మయ్య విజయ విలాసాగరం వెంకటేశ్వర్లు రమ బిసి జేఏసీ నాయకులు పెరుగు వెంకటరమణ యాదవ్ సోమన బోయిన రమేష్ జి నరేంద్ర పోనుగోటి లక్ష్మణ్ చలిగంటి బిక్షమయ్య నాగరాజు కుల సంఘ నాయకులు బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు



# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి పోలీస్ కమిషనర్



**ఖమ్మం డిసెంబర్ 30 (ప్రజాబలం బ్యూరో)** నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ డిసెంబర్ 31 రాత్రి జాతీయ రహదారి, ప్రధాన రహదారులపై వేడుకలు నిషేధించ బడ్డాయని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలను నడపవద్దని, మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై తల్లిదండ్రులను క్షోభకు గురిచేయవద్దన్నారు. మద్యం దుకాణదారులు నిర్ణీత సమయం వరకే విక్రయాలు చేయాలన్నారు. అర్ధరాత్రి గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకునేలా స్నేహపూర్వక వాతావరణంలో శుభాకాంక్షలు తెలుపుకోవాలని విద్యార్థులు యువతకు సూచించారు మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్ ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపడతాయని స్పష్టం చేశారుశాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ షీ టీమ్స్ పెట్రోలింగ్ బృందాలు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తాయని తెలిపారు. డీజేలకు అనుమతి లేదని, బాణసంచా కాల్చడంపై నిషేధం ఉంటుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు చేపడతామని, డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. బార్లు, వైన్ షాపులు నిర్దేశిత సమయానికి మూసివేయాలని, మైనర్లకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రెస్టారెంట్లు, షాపుల పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. అసభ్యకర డాన్స్ కార్యక్రమాలు నిర్వహించరాదని హెచ్చరించారు. డ్రంకెన్ అండ్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేస్తామని మైనర్లకు వాహనాలు ఇచ్చేయజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్ధరాత్రి యువకులు నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా, బైక్ రేసులు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తుకొనసాగుతుందన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 756.43 మెట్రిక్ టన్నుల యూరియాజిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి చంద్రకళ

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 30:**మేడ్చల్ మల్కాజిరి జిల్లాలో రైతులకు యూరియా ఫెర్టిలైజర్ సమృద్ధిగా అందుబాటులో ఉంది. 30.12.2025 జిల్లా వ్యాప్తంగా మొత్తం 756.43 మెట్రిక్ టన్నుల (మీ) యూరియా స్టాక్ అందుబాటులో ఉంది.PACS\ వద్ద 111.105 మీ మరియు ప్రైవేట్ రిటైలర్ల వద్ద 189.855 మరియు మార్క్ఫెడ్ బఫర లో 455.47 స్టాక్ ఉంది. షమీర్‌పేట్, మేడ్చల్, ముదుచింతలపల్లి, ఘట్‌కేసర్ మరియు కీసర వంటి మండలాల్లో వివిధంక PACSలు మరియు డీలర్ల వద్ద స్టాక్ అందుబాటులో ఉంది.రైతులు సమీపగ్రామాజూలు లేదా లైసెన్స్‌ధారీ ఫెర్టిలైజర్ డీలర్లను సంప్రదించి తమ అవసరాలకు తగ్గట్టు యూరియా ఫెర్టిలైజర్ పొందవచ్చు అని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి చంద్రకళ సూచించడం జరిగింది, జిల్లా వ్యవసాయశాఖ ఈ స్టాక్‌ను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది

# జనసేన నాయకులఆత్మీయ సమావేశం.



సి . బెలగల్ డిసెంబర్ 30. సి.బెళగల్ మండల కేంద్రంలో జనసేన పార్టీ శ్రేణులతో జనసేనపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఆకెపోగు రాంబాబు మంగళవారం ముఖ్య సమావేశం జనసేన పార్టీ సి.బెళగల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాబోయే రోజుల్లో జనసేన పార్టీ అధ్యక్షులుపవన్ కళ్యాణ్ ఆశయాలు ,జనసేన పార్టీ సిద్ధాంతాలు జనసేన పార్టీ కోడుమూరు నియోజకవర్గం బలోపేత నీ దిశగా జనసైనికులు అందరూ కలిసి మెలిసి బెళగల్ మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ బలోపేతం కొరకు జనసైనికులు పాటుపడాలని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా కూటమి జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులతో ఐక్యంగా ఉంటూ కూటమిని బలోపేతనీ దిశగా బలపితం చేసే విధంగా పాటుపడాలని తెలియజేయడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ఏర్పాటైన ఈ సమావేశం లో పార్టీ వార్డులు, గ్రామస్థాయిలో బలోపేతం, కమిటీలు ఏర్పాటు మరియు క్రియాశీలక సభ్యత్వ నమోదు తదితర అంశాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో బెళగల్ మండలం నాయకులు దస్తగిరి ,వెంకటేష్ ,మధు , కృష్ణ . కర్నూలు మండల నాయకులు బాలాజీ రఘు బద్రి ఉపేంద్ర ఆనంద్ గిడ్డయ్య గూడూరు మండల నాయకులు రఘునాథ్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జనసైనికులు పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**మంగళవారంనాడు ఉదయం వైకుంట ఏకాదశి పూజా కార్యక్రమంలో ధూల్‌పేట హైదర్‌బాద్ గోషామహల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్గనైజర్ బి బ్లాక్ ప్రెసిడెంట్ శ్యామ్ , వింకే సర్ ,లడ్డు సుభాష్ ,జీ శీను , మరియు వినోద్ కుమార్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గోన్నారు.







**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా లక్ష్మీనారాయణ మందిరం జీహ్సి చౌరాహి వద్ద భక్తులు విష్ణుమూర్తి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత నిర్మల్ కుమార్ యాదవ్ ,షామ్ సింగ్,నర్సింగ్ భాన్ యాదవ్,శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

## వీర్ బాల్ అవార్డు గ్రహీత శివానిను ఘనంగా సన్మానించిన ఆర్డిఓ



మద్దికేర: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వీర్ బాల్ అవార్డు గ్రహీత హోసూరు ఉప్పర శివాని ను పత్తికొండ ఆర్డిఓ భరత్ కుమార్ నాయక్ ఘనంగా సన్మానించారు.మండల కేంద్రమైన మద్దికేర లోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు మద్దికేర తహసిల్దార్ గుండాల నాయక్ ఆధ్వర్యంలో వీర్ బాల్ పురస్కార గ్రహీత అయినటువంటి హోసూరు గ్రామానికి చెందిన ఉప్పర శివానిను ఆర్డీవో భరత్ కుమార్ నాయక్ శాలువాను కప్పి పూలదండను అందజేసి బహుమతిని ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి ఎదిగి రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును స్వీకరించడం చాలా గొప్ప విషయమని ఆయన తెలియజేశారు. మనం సాధించాలి అన్న బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆయన తెలియజేశారు.ముందు ముందు రోజులలో మరిన్ని అవార్డులు పొందాలని ఆయన శివానికు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శివాని కుటుంబ సభ్యులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరమ పవిత్రం వైకుంఠ ఏకాదశి పర్వదినం. వైకుంఠ ద్వార దర్శనం...సర్వదా శుభదాయకం.. శ్రీరంగం

### స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలి..

**.కూకట్పల్లి (ప్రజాబలం) డిసెంబర్ 30:**ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మూసాపేట్ లోని స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



నిర్వహించిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం వారి కుటుంబ సభ్యులు. అనంతరం ఆలయ పండితులు వేదాశీర్వచనాలతో స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. సత్యం శ్రీరంగంని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కారించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ముక్కోటి దేవతలతో కలిసి శ్రీ మహావిష్ణువు దర్శనమిచ్చే ఈ పర్వదినాన, భగవంతుడి కరుణాకటాలు అందరిపై ఉండాలని ప్రార్థిస్తూ, శ్రీమన్నారాయణుడి కృపతో మన రాష్ట్రం శాంతి, ఐక్యత, సమానత్వ మార్గంలో ముందుకు సాగాలని, ప్రజల జీవన స్థాయి మరింత మెరుగుపడాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ తూము శ్రీ హరి పటేల్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, తూము కొండల్ రావు, పాలక మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాజీపేట లో విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మంగళవారం రోజున వేములవాడ రూరల్ మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో హనుమాజీపేట మరియు చెక్కపల్లి గ్రామాలలో బిజెపి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం లో విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మోడీ గిఫ్ట్ పేరుతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వేములవాడ బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు అండగా నిలువాలన్న లక్ష్యంతోనే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాదు, ప్రతిరోజు ప్రజల మధ్య ఉండి, విద్యార్థుల భవిష్యత్ పై ప్రత్యేక దృష్టి పెట్టే నాయకుడు బండి సంజయ్ అని డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు పాఠశాలలకు సులభంగా చేరుకునేందుకు ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. కరీంనగర్ నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో బండి సంజయ్ కుమార్ చేపడుతున్న ఇలాంటి మంచి కార్యక్రమాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల విద్యాధికారి కిషన్, హనుమాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ రావు, అమ్మాజీ పేట గ్రామ సర్పంచ్ జంకె మధు,




బొల్లారం గ్రామ సర్పంచ్ సౌజ న్యమల్లికార్జున్, అడ్డిక లక్ష్మి-శ్రీనివాస్ రెడ్డి, కదారి సం ధ్యతిరుపతి, అచ్చన్నపేట ఉపసర్పంచ్ దానే తిరుపతి, నమిలి గుండుపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ, వార్డు సభ్యులు జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం యాదవ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి, మండల ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ, లింగంపల్లి కుంటయ్య, కార్యదర్శులు గుమ్మడి శ్రీనివాస్, భూత అధ్యక్షులు ఆడెపు విజయ్, కళ్ళెద నరేష్, కంకణాల రాజు, ఆది జలంధర్, నల్ల వెంకటరెడ్డి, లింగంపల్లి రాజు, చొప్పరి కరుణాకర్, కొండవీని ప్రశాంత్, మార కరుణాకర్ రెడ్డి, రోడ్ల మహేష్, సింగర్ వేణి హరీష్, అడ్డిక సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఉచిత ఆక్యు ప్రెషర్, సుజోక్, అయస్కాంత వైబ్రేషన్ తెరపి చికిత్స హెల్త్ క్యాంప్.




### ఎలాంటి మందులు లేకుండా శరీరంపై ఒత్తిడి కలిగించి, అయస్కాంత పద్ధతుల్లో జబ్బులకు చికిత్స.

**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణంలో నూతన సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నుండి ఆరవ తేదీ వరకు పట్టణంలోని మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్ర భవనంలో ఉచిత ఆరోగ్య క్యాంపులో ముఖేష్ చౌదరి ఆక్యుప్రెషర్, డి. ఎ. టి మరియు గురుప్రీత్ సింగ్ ఆక్యుప్రెషర్ లో డి .ఏ .టి పాల్గొని మోకాలి నొప్పులు, ఊబకాయం, రక్తపోటు, హమ్ గ్యాస్ మలబద్ధకం, గర్భాశయనొప్పి, వెన్ను, కీళ్ల నొప్పులు, దీర్ఘకాలిక తలనొప్పి, సయాటికా, కంటి, ముక్కు, గొంతు, చెవి సమస్యలు, ఎత్తు పెరగడం, పక్షవాతం, ఫైల్స్ మలవ్యాధి, డిప్రెషన్, మానసిక ఒత్తిడి, చేతుల్లో, పాదాల్లో తిమ్మిరి జలధరింపు వంటి వ్యాధుల నయం కొరకు చికిత్స పూర్తిగా ఉచితంగా చేయబడును. ఇట్టి అవకాశాన్ని అవసరం ఉన్న వారందరూ తప్పనిసరిగా సకాలంలో చికిత్స వినియోగించుకోవాలని నిర్వాహకులు డాక్టర్ కొండ దేవయ్య అధ్యక్షులు రాష్ట్ర మున్నూరు కాపు సంఘం, గౌరవ అధ్యక్షులు రాష్ట్ర బీసీ సాధికారిత సంగం, పొలాస నరేందర్ ఇన్చార్జి బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాలు, మారం కుమార్ జిల్లా అధికార ప్రతినిధి, ఇల్లందుల వెంకటేశం, పట్టణ బీసీ సాధికార్ష్ఠు సంఘ ప్రధాన కార్యదర్శులు కోరారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్లో దివ్య దర్శనం



**జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి )**హైదరాబాద్, డిసెంబర్ 30, 2025 :హైదరాబాద్, బంజారాహిల్స్లోని హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్‌లో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని భక్తి భావం, ఆధ్యాత్మిక ఆనందంతో ఘనంగా జరిపారు. శ్రీ వైష్ణవ సంప్రదాయంలో ఈ పవిత్ర పర్వదినం, అత్యంత విశిష్టమైనదిగా భావించబడుతుంది. భగవంతుడు శ్రీమహావిష్ణువు తన ప్రియ భక్తుడు




శ్రీ నమ్మాళ్వారును వైకుంఠ లోకానికి స్వయంగా స్వాగతించిన దివ్య ఘట్టానికి ఇది ప్రతీకగా నిలిచింది.

ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులకు అరుదైన అవకాశాన్ని కల్పించారు. ఉదయం 5:15 గంటలకు వైకుంఠ ద్వార ప్రతిష్ఠా కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అనంతరం ఉత్తర ద్వారం (వైకుంఠ ద్వారం) గుండా భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ ద్వారం గుండా దర్శనం చేసుకుంటే మోక్ష ప్రాప్తి కలుగుతుందన్న విశ్వాసం భక్తుల్లో అపారంగా ఉంది.

వైకుంఠ ద్వార దర్శనాన్ని ముందుగా విశ్వగురు శ్రీల ప్రభుపాదులకు అందించారు. అనంతరం స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మరియు శ్రీ రాధా గోవిందుల దివ్య దర్శనం భక్తులను పరవశింపజేసింది. ఆదిదేవుడు ప్రత్యేకంగా లక్ష్మీనారాయణ అలంకరణలో అలరించారు. ఈ రోజు ప్రధాన ఆకర్షణగా, ఉత్తర ద్వారం వద్ద భక్తులను ఆహ్వానిస్తున్నట్లుగా "శ్రీ శ్రీనివాస గోవింద" స్వామి విగ్రహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణమంతా హరినామ సంకీర్తన, భజనలు, భక్తి గీతాలతో నిండి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా హరేకృష్ణ మూవ్మెంట్ – హైదరాబాద్ అధ్యక్షులు శ్రీమాన్ సత్యగౌర చంద్రదాస ప్రభూజీ (ఎం.టెక్, ఐఐటి మద్రాస్) భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, "వైకుంఠ ఏకాదశి" భగవంతుడు తన భక్తుల పట్ల తనకున్న అమితమైన ప్రేమను తెలియజేసే పర్వదినం. తన ప్రియ భక్తుడు శ్రీ నమ్మాళ్వారు వైకుంఠానికి చేరుకున్నప్పుడు, భగవంతుడే స్వయంగా వైకుంఠ ద్వారానికి వెళ్లి ఆయనను స్వాగతించాడు. ఈ పవిత్ర దినాన వైకుంఠ ద్వారం గుండా దర్శనం చేసుకునే భక్తులు భగవంతుడి కృపకు పాత్రులై,



వైకుంఠ ప్రాప్తికి అర్హులవుతారు" అని తెలిపారు.

సాయంత్రం శ్రీ రాధా గోవిందులు, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ఘనమైన మహా ఆరతి మరియు శయన ఆరతి ఇవ్వడంతో ఉత్సవాలు ముగిశాయి. రోజంతా భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ యాజమాన్యం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. వేలాది మంది భక్తులు ఈ ఉత్సవాల్లో హృదయపూర్వకంగా పాల్గొని, శ్రీ రాధా గోవిందా మరియు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దివ్య ఆశీస్సులు పొందారు .

ధన్యవాదములతో,
పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (PRO)
హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్
హరే కృష్ణ మూవ్మెంట్ – హైదరాబాద్
రోడ్ నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్
ఫోన్ : 96400 86664 / 93964 16341

## భీమేశ్వర ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు. పల్లకి సేవలో పాల్గొని తరించిన ప్రభుత్వ విప్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ప్రముఖ శైవ క్షేత్రం వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఉత్సవమూర్తులను అర్చకులు పెద్ద సేవపై ప్రతిష్టించి, భీమేశ్వర ఆలయం చుట్టూ మూడుసార్లు ప్రదక్షణలు చేయించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకుని, స్వామివారి పల్లకిని మోసారు. రాజన్న ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ఆలయ నిబంధనల ప్రకారం ఏకాంతంగా రాజన్న ఆలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు నిర్వహించడం జరిగింది. రాజన్న భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి నాడు స్వామి వారిని దర్శించుకోవడం స్వామి వారి పల్లకి సేవలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శుభసూచకం అని



పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం స్వామివారి ఆశీస్సులతో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ప్రజలందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ పుర ప్రముఖులు, పట్టణ ప్రజలు, మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తక్కువ ధరలో నాణ్యమైన కేక్స్,




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 30 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:**జోగిపేట పట్టణంలో గల అంబేద్కర్ చౌరస్తా దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన ఏఎస్ బేకరీలో తక్కువ ధరలో నాణ్యమైన కేక్స్ , ఎగ్ పఫ్, బర్గర్,సామాన్య ప్రజలకు తక్కువ ధరల్లో అందుబాటులోకి తీసుక వచ్చిన,ఏఎస్,బేకరీ. అంతేకాకుండా ప్రత్యేకమైన ఆఫర్లు నూతన సంవత్సరంగా ఉంటాయని ఏఎస్ ,బేకరీ,యాజమాన్యం తెలియడం జరిగింది,ఈ కార్యక్రమంలో చోటు ఖాన్, అడ్డు, ఆబెత్, చున్ను, గౌస్, దిలీప్, మొహిష్, ఆబేద్, ఆసిఫ్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ అధికారులు సమన్వయంతో భక్తులకు సౌకర్యాలు కల్పించాలి.

**మంగళవారం రోజున మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశం నిర్వహణ.**

**పాల్గొన్న ప్రభుత్వ విప్, జాతర చైర్ పర్సన్ కలెక్టర్ గరీమ అగ్రవాల్.**



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మంగళవారం రోజున వేములవాడ పట్టణంలోని భీమేశ్వర సదన్ లో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగిన సౌకర్యాలు కల్పించాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మహాశివరాత్రి జాతర చైర్పర్సన్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ ఆదేశించారు. 2026 ఫిబ్రవరి 14,15,16 తేదీలలో జరిగే మహాశివరాత్రి జాతర నిర్వహణ లో చేపట్టవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ , వేములవాడ ఏఎస్పి రుత్విక్ సాయి, వేములవాడ ఆర్డిఓ రాదాబాయి, రాజన్న ఆలయ ఈవో రమాదేవి, హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరీమ అగ్రవాల్ మాట్లాడుతూ భక్తులు భీమేశ్వరాలయంలో స్వామివారి దర్శనాన్ని వేగంగా, సౌకర్యంగా చేసుకునేలా ఏర్పాటు ముమ్మరంగా చేయాలని వివరించారు.



వేములవాడ పట్టణములోని తిప్పాపూర్ బస్టాండ్ నుంచి శ్రీ భీమేశ్వర ఆలయం వరకు, వేములవాడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే రోడ్డులో మరమ్మత్తులు, నిర్మాణాలు పక్క ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆమె ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్సులు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్ లో త్రాగునీరు, మరుగుదొడ్లు సౌకర్యం కల్పించాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి దానికి ఒక అధికారిని నియమించాలని ఆదేశించారు. తిప్పాపూర్ బస్టాండ్ నుండి రాజన్న ఆలయ ప్రాంగణం వరకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కోరడం జరిగింది. పారిశుధ్య పనుల నిర్వహణ వేములవాడ మున్సిపల్, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, భక్తులకు ఎక్కడ ఇబ్బంది రాకూడదని స్పష్టం చేశారు. హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని, అందరి అధికారుల ఫోన్ నెంబర్లు ఉండాలని తెలిపారు. ఈ కేంద్రాల్లోని వారికి ఆలయానికి సంబంధించిన పూర్తి సమాచారం ఉండాలని ఆదేశించారు. జాతర వీధుల్లో పాల్గొనే అన్ని శాఖల అధికారులు వారి సమగ్ర యాక్షన్ ప్లాన్ తో రావాలని తెలిపారు. ఆలయంలోని క్యూల వద్ద, పార్కింగ్ స్థలాల వద్ద త్రాగునీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్ల సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. భక్తులకు అల్పాహారం ఉప్మా, పులి ర, పెరుగన్నం, త్రాగునీటి వసతి చక్కటి వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రతి జాతర ప్రదేశాల్లో నాణ్యమైన త్రాగునీటి వసతి కల్పించాలని ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. మరొక మారు సమావేశం నిర్వహిస్తామని, అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో రావాలని కలెక్టర్ ఆదేశించారు. భీమన్న ఆలయ ఆవరణలో 24 గంటల పాటు వైద్య బృందం, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ఫైర్ సేఫ్టీ అధికారులు ఆలయంలో పరిశీలించి, కావలసిన పరికరాలు వివరాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా చూడాలని, సమ్మ క్కసారలమ్మ జాతర నేపథ్యంలో భక్తుల కోసం వైద్య బృందం అందుబాటులో ఉండాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులకు సహాయం కోసం వీల్ చైర్లు వాలంటీర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతర జరిగే ప్రతి చోట సైన్ బోర్డులు ఉండాలని పేర్కొన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆహార పదార్థాలను తనిఖీ చేయాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి తమ పూర్తి యాక్షన్ ప్లాన్ తో రావాలని తెలిపారు. దర్శనం, వాహనాలు ఇతర పాసులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేస్తామని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ స్పష్టం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ట్రాఫిక్కు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకుంటామని ఎస్పీ మహేష్ బి గీతే పేర్కొన్నారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే విఐపి ల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని వివరించారు. వేములవాడ పట్టణంలో కావలసిన సైన్ బోర్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వాలంటీర్లను తమకు అప్పగించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత మరియు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వేములవాడ పట్టణపుర ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నత్త నడకన బీటీ రోడ్ల పనులు

## పనుల్లో వేగం పెంచని సంబంధిత అధికారులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 30 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** అందోల్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న, మంత్రి దామోదర్ రాజనర్సింహ, వహిస్తున్నఇలాకాలో, కోట్ల నిధులతో చేపడుతున్న, బీటీ రోడ్ల పనులు, నత్త నడకన కొనసాగుతున్నాయి, రెండు కిలోమీటర్ల మేర చేపట్టే బీటీ రోడ్డు పనులు సైతం, గత నాలుగు నెలల క్రితం ప్రారంభించిన, నేటికీ పూర్తి కావడం లేదు, నూతనంగా బీటీ రోడ్ల పనుల కోసం, గతంలో ఉన్న బీటీ రోడ్లను, తవ్వి కంకర వేసి వదిలివేయడంతో, ఆయా గ్రామాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, పుల్కల్ మండల పరిధిలోని, ముద్దయిపేట, చౌరస్తా నుండి బస్వాపూర్, ముదిమాణిక్యం,ఇటిక్యాల, పోతిరెడ్డిపల్లి,చౌరస్తా సంగుపేట,ఎక్స్ రోడ్ జాతీయ రహదారి 161 వరకు, రెండు సంవత్సరాల క్రితం గతంలో ఉన్న బీటీ రోడ్లు తవ్వి కంకర వేసి వదిలివేయడంతో, ఈ రోడ్డుపై నుంచి, ముదిమాణిక్యం శుద్ధ క్వారీ నుంచి పెద్ద ఎత్తున లారీలు, అలాగే ఎస్, ఇటిక్యాల, గ్రామ పరిధిలో ఉన్నటువంటి ఎమ్మెస్ స్పిరిట్ కంపెనీ నుండి, భారీ లోడుతో ఉన్న లారీలు వెళ్లడంతో, వాటి వెనుక రోడ్డుపై ఉన్న కంకర మీది డస్ట్ లేవడంతో, అటుగా ప్రయాణించే వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, డస్ట్ కళ్ళల్లో పడి వాహనదారుడు కిందపడి గాయాల పాలై, దావకానలకు లక్షలు వెచ్చించుకుంటున్నారు, ఇంత జరుగుతున్నప్పటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు బీటీ రోడ్డు వేయలేదు, అందోల్ మండలం పరిధిలోని మాసనపల్లి గ్రామం మీదుగా కోడూరు,చౌరస్తా వరకు వెళ్లేందుకు, రూ,2.38. కోట్ల నిధులతో చేపడుతున్న బీటీ రోడ్ల నిర్మాణ పనులు, నత్తనడకన కొనసాగుతున్నాయి, జోగిపేట మీదుగా మాసనపల్లి గ్రామానికి వెళ్లేందుకు, నిత్యం రోడ్డుపై వాహనాలు రాకపోకలు ఎక్కువగా ఉంటాయి, ఇలాంటి పరిస్థితుల్లో పనులు ఆలస్యం అవడంతో, గుంతలు కంకర వేసిన రోడ్డుపై ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు, అసలే చలికాలం కావడంతో,రోడ్డు పనులు పూర్తికాక, గ్రామ ప్రజలు జాతీయ రహదారి డాకురు మీదుగా సర్వీస్ రోడ్డుపై నుంచి, గ్రామానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది, సర్వీస్ రోడ్డుపై వాహనాల రద్దీ కారణంగా, ప్రమాదాలు జరుగుతాయని ప్రజలు, భయాందోళనకు గురవుతున్నారు..



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి: జనవరి 7 నుండి 14 వరకు శబరిమలలో అన్నదాన కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించిన రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కూమార్ యాదవ్ ,కాంగ్రెస్ నాయకులు ఎస్.ధన్‌రాజ్ కార్యక్రమంలో శ్రీ భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు మేడిశేటి రాకేష్, కార్యదర్శి భద్రేశ్వార్, కోశాధికారి అనిల్, విజయ్ భాస్కర్, నరేష్ పటేల్, సంతోష్, అంజన్ రాజ్ తదితరులు పాల్గోన్నారు.**

## ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ దంపతులు.





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 31 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దంపతులు మంగళవారం, ముక్కోటి ఏకాదశి,సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం వైకుంఠ పురం,శ్రీ వెంకటేశ్వర స్వామి, దేవాలయం,లో వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) పర్వదినానపురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు,అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి పల్లకి సేవలో భక్తులతో కలసి పాల్గోన్నారు.దేవాలయం అభివృద్ధికి, రాజగోపురం నిర్మాణానికి కృషి చేస్తానని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.

## మర్పల్లి, వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసు అధికారులు, ప్రజల క్షేమమే మా రక్ష



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 30 (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండల పరిధిలో నీ పంచలింగాల్ చౌరస్తాకు వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసు అధికారులు, వాహనాలు ఆపి సురక్షిత ప్రయాణం గురించి ఏఎస్ఐ, భూపతి రెడ్డి,సురక్షిత ప్రయాణం గురించివివరిస్తూ తగు జాగ్రత్తలు వివరించడం జరిగిందని తెలిపారు మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదు ఫోర్ వీలర్ అయిన టు వీలర్ అయిన వాహనాలు నడపడం ప్రమాదకరమని తెలిపారు టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సుఖ ప్రయాణం చేయాలని తెలిపారు ముఖ్యంగా ప్రజలు వాహనదారులు రోడ్డు రవాణా సౌకర్యము బాగా లేదు కాబట్టి వాహనదారులు నిదానంగా నెమ్మదిగా వాహనాలు నడపాలని ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదని తెలిపారు త్రీ వీలర్ ఫోర్ వీలర్ వాహనదారులు డ్రైవింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీట్ బెల్ట్ ధరించాలని శక్తికి మించి ప్రజలను వాహనాల్లో తీసుకెళ్లకూడదని చట్ట విరుద్ధమైన నిబంధనలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని పోలీసు అధికారులు ప్రజలకు వివరించారు వాహన తనిఖీ కార్యక్రమంలో ఏఎస్ఐ భూపతి రెడ్డి,జందార్ నారాయణ, సిబ్బంది పాల్గొనటు తెలిపారు

## తుమ్మలపల్లి సర్పంచ్ రాజును, సన్మానించిన మర్పల్లి మండల వైస్ ప్రెసిడెంట్ డి అశోక్





**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 30(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం తుమ్మలపల్లి గ్రామంలో నూతనంగా సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా కర్నే రాజును, బి ఆర్ ఎస్ పార్టీమండల ఉపాధ్యక్షలు డీ. అశోక్ , ఘనంగా శాలువాతో సన్మానించి పూలమాల సమర్పించి థాంక్యూ చెప్పిమాట్లాడుతూ తుమ్మలపల్లి గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చి దిద్ది నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని నూతన పాలక వర్గానికి సూచించారు,ఈ కార్యక్రమం లో మర్పల్లి మండల్ బి ఆర్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ డి అశోక్, పట్లూరు మాజి ఎంపీటీసీ బుదారపు రవి, మండల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ , సునీల్, తలారి రమేష్, సుభాష్, అర్షద్, గద్దపు నర్సిములు, వినోద్, రాచిరెడ్డి, దొడ్ల జయ రాజ్, ఆశప్ప, రాజు,వార్డ్ మెంబర్స్ బోయిని జగదాంబ రాజు, ముజాయిత్, మ్యాతారి శ్యాం ప్రసాద్, చెల్మడ మహేష్ తదితరులు తుమ్మల పల్లి గ్రామస్థులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com